Registered No. 1118

విడిపత్రిక అణా.

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 29 ★ మదరాసు 23-4-42 గురువారము MADRAS, THURSDAY APRIL 23, 1942 ★ No. 23

315364

గమనింపు

డాక్టరు లంక రామారావు, కాకినాడ గారిఆఫీసు "ది హోమోపతి మెడికల్ హాల్" యుద్ధపరిస్థితులచే తాత్కాలికముగా యీ దిగువ అడ్రస్సునకు మార్చుడైనది. డా॥ లంక రామారావు, కానూరగ్రహారం, కానూరు పోస్టు, నిడదవోలు.

వసంతకుసుమాకరము
రసాయనము ప్రమేహరోగములకుమంచిది
తు 1 కి రూ 30.
ఆర్షరసాయనశాల, ముక్త్యాల

MORE CARE
MORE MILES

The more care you exercise in maintaining your car in first-class mechanical condition; the more care you exercise in driving it—the more miles you will be able to win from each gallon of petrol.

★ Switch off the engine when your car is stationary.

★ Keep your tyres at the pressure the manufacturers recommend. Get your garage to check for slow punctures.

ISSUED BY THE DEPARTMENT OF COMMUNICATION, GOVERNMENT OF INDIA, NEW DELHI.



డిఫెన్సు బాండ్లు, సేవింగ్సు సర్టిఫికెట్లను యింకను విశేషముగా కొనుడు.

విజయమునకు
ధర్మముగాను, అప్పుగాను
ధన మొసంగుడు.

మీ గృహారంగమును రక్షించుకొనుడు

ది హిందూస్థాన్ కో-ఆపరేటివ్ ఇన్సూరెన్సు సొసైటీ లిమిటెడ్, మీ గృహరక్షణకు యేర్పాటుచేసి, గృహరంగమున మీకు మీ కుటుంబమునకు సంపూర్ణ రక్షణ నొసంగును. ఇండియాలో నివసించు యీ సొసైటీలో ఇన్సూరుచేయబడిన సివిలియనుల జీవితములకు విమానదాడి మొదలగు శత్రుచర్యలనుంచి పూర్తిరక్షణ యొసంగును. ఇండియాలోని ఎ. ఆర్. పి. పనివారలు నందరికిగూడ విమానదాడులు మొదలగు శత్రుచర్యలనుండి పూర్తిరక్షణ నిచ్చును.

హిందూస్థాన్ పాలసీ
మీ కొక ఎ. ఆర్. పి. రక్షణగృహం,
స్లిట్ ట్రెంచి, ఇసుక బస్తా, రక్షణగోడ
అన్నియు ఇందులో ఇమిడియున్నవి.

హిందూస్థాన్ కో-ఆపరేటివు
ఇన్సూరెన్సు సొసైటీ లిమిటెడ్.

హెడ్ ఆఫీసు:
"హిందూస్థాన్" భవనములు, కలకత్తా.
మద్రాసు బ్రాంచి:
3 & 4, గోపాలకృష్ణ రోడ్డు
త్యాగరాయనగర్, మద్రాసు.

కామాగ్నిరసాయనం

మాత్రముతో పోయెడి శుక్లమును నిలిపి, పలుచబడిన వీర్యమును గట్టిపరచి రక్తశుద్ధి, వీర్యవృద్ధి, కండపుష్టి, నరములబిగి, రతి దారుఢ్యమును గలిగించును. సీసా 1-కి రు. 2-8-0 పోస్టేజితో. కేటలాగు వుచితము. పి.ఆర్.మెడికల్ హాల్, రామచంద్రపురం, తూ॥గో॥

మీ ఆల్బమ్‌కు మీకు ఇష్టమైన దృశ్యమును ఏరుకొనుడు



"కోడక్"లు మరియు "బ్రౌనీ"లు

యుద్ధమూలమున కెమెరాల సప్లయి తక్కువయైనది. అయినప్పటికీ ఇప్పటికీ చాలమట్టకు అందరు కోడకీలర్లవద్ద అన్నిరకముల కోడక్ కెమెరాలు లభించగలవు.

మీరు కోడక్ కెమెరాతో చిత్రములు తీయునప్పుడు మీ రెల్లప్పుడు జ్ఞాపకముంచుకొనదగు చిత్రములను మొదట స్థిరపరచుకొనుడు. ఎన్నేండ్లైనప్పటికి ఆ చిత్రములను చూచినప్పుడెల్లా ఎక్కువ సంతోషము గలుగును. కాబట్టి మీరు తీసిన చిత్రములన్నిటిని చేర్చి ఒక చిత్రముల పుస్తకమును తయారు చేయుడు.

కోడక్ లో మనోహరమైన చిత్రములను సులభముగా తీయవచ్చును

కోడక్ లిమిటెడ్,
(ఇంగ్లాండునందు స్థాపితము)
బొంబాయి, కలకత్తా,
లాహోరు, మద్రాసు.

మద్రాసులో
గోద్రెజ్
అడ్రెస్ మార్పు

163, బ్రాడ్వేలో నున్న గోద్రెజ్ అండ్ బాయిస్ షోరూములు

28ఎ, మిల్లర్సు రోడ్
కిల్‌పాక్ - మద్రాసు

నకు మార్చబడినవి

పై చోటునుంచి కూడ మార్చవచ్చును. అట్లు చేయుచో కొత్త అడ్రసు తదుపరి ప్రకటింపబడును.

Godrej

గల్లాపెట్టెలు మొదలు
సేఫ్-డిపాజిట్ల వరకు
రక్షణోపకరణములయందెల్లప్పుడును
ఉత్తమమగు వానిని
ఇచ్చుచుండును

గోద్రెజ్ అండ్ బాయిస్
మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, లిమిటెడ్.

రు. 10,000 బహుమతి

జలంధర్ సిటీలో బంగారం తులము 1-కి రు. 2/8/-
ఎవరైనా సరే ఈ దిగువ వ్రాసేదాన్ని అబద్ధమని రుజువుపరిస్తే వారికి రు. 10,000 లు బహుమతి

ఈ బంగారాన్ని తెప్పించుకొన్నవారు మళ్లీమళ్లీ దీనికోసం వ్రాస్తున్నారు. శ్రీయుత హజారీలాల్ చావ్లాగారు పఠాన్‌కోటనుంచి వ్రాసినదాన్ని చూడండి:—"మీరు పంపిన 'అమెరికన్ కొత్త బంగారం' పార్సిలు అందినది. ధన్యవాదాలు. అమెరికన్ కొత్త బంగారానికీ అసలు బంగారానికీ లేశమైన భేదం లేకపోవడం చూసి చాలా సంతోషమైంది."

ఈ బంగారాన్ని ఒరపిడి రాతిమీద గీస్తే అసలు బంగారంలాగే గీతపడుతుంది. అసలు బంగారాన్నిలాగే దీన్ని తెగగొట్టవచ్చు, కరిగించవచ్చు, అన్నిరకాల ఆభరణాలనూ దీనితో చేయించుకోవచ్చు. తు॥ 1-కి రు 2-8-0 ఇస్తున్నాము. 3 తు॥ బంగారం రు 7. 6 తు॥ రు 13. 10 తు॥ రు 20 లు. పంపినది పసందు కాకపోతే ఖరీదు వాపసు చేస్తాము. త్వరగా తెప్పించుకొనండి.

ముఖ్యగమనింపు:—3 తులాలుగాని 6 తులాలుగాని తెప్పించుకొనేవారికి పోస్టుఖర్చు ఉచితము. ఒకేసారి 3 తులములు కొనువారు ఒకజత క్రొత్తరకము అమెరికన్ కొత్త బంగారము గాజులు, 6 తులాలు కొనువారు ఒకజత క్రొత్తరకము కమ్మలు, 10 తులాలు కొనువారు అందమైన క్రొత్తరకము పతకము ఉచితముగా పొందగలరు. మా హెచ్చరిక ఏమంటే మరో కంపెనీ నకలు బంగారాన్ని తులం రెండురూపాయల చొ॥ అమ్ముతున్నది. కాబట్టి మీరు నకలు బంగారాన్ని కొనవద్దు. అసలైన బంగారం కేవలం మా వద్దనే దొరుకుతుంది. (2-70)

AMERICAN TRADING CO., (6. A. P.) JULLUNDUR CITY.

నోటీసులు

బళ్లారి డి॥ ము॥ కోర్టులో
Small Cause No. 1097 of 1941

వాది:—బసెపాణి వెంకట నర్సప్ప సా॥ బళ్లారి.

ప్రతివాది:—కోదండపాణి సా॥ రాయచెల్లూరు సర్కారు మండివీధి.

పై నంబరులో వాది లెక్కపైన రు. 55-12-0 లు రాబట్టు కొనుటకు దావా దాఖలుచేసి యున్నాడు గనుక నీకు యేమయిన ఆక్షేపణ వున్నయెడల ఖుద్దున గాని వకీలు ద్వారా గాని 8-6-42 తేదీలు పగలు 11 గంటలకు యీ కోర్టులో హాజరయి మన్వి చేసుకోవలెను. అటు రాని యెడల నీ పరోక్షమందు విచారించి యక్సపార్టీ డిక్రీ చేయడమవును.

బళ్లారి 20-4-42 } జి. శ్రీధరమూర్తి, బి.ఎ.బి.ఎల్. వాది అడ్వకేటు.

కాకినాడ, కమెర్షియలురోడ్డున వున్న మా తాలూకు డిపోలో, ఒక సం॥రం, రెండు సంవత్సరములు అరుదలగల మడకర్రలు అన్నిసైజులలోను, రమారమి 1,500 టన్నులు వున్నది. ప్రస్తుతపరిస్థితులను అనుసరించి స్టాకు తగ్గించుకొను తలంపుతో హోలుసేలుగా కన్సైనులకు యిచ్చివేస్తూ యున్నాము. వీగనుక కావలసిన వారు మా డిపోకు వచ్చి స్వయము చూచుకుని రేట్లు వగయిరా అన్నిసంగతులు ముఖాముఖిగా మాట్లాడుకోవలెను.

పొత్తూరి సత్యనారాయణరాజు.

ప్రఖ్యాతిచెందిన సినిమాతార
ఎమ్. వి. రాజమ్మ

ఇట్లు చెప్పుచున్నది:—
"నా చర్మ సౌందర్య రహస్యమంతా దక్షిణ సబ్బుల మాహాత్మ్యమే. అవి దేహమును చక్కగా శుభ్రపరచి చర్మమును నునుపుచేసి తళతళమని శాంతిపంతం చేయును. దక్షిణ సబ్బుల మృదుమధుర సౌరభం అందరిని ముగ్ధులను చేయును". (సం) ఎమ్. వి. రాజమ్మ.

వివరములకు:—
సౌత్ యిండియన్ సోపువర్క్సు,
జి. టి. మదరాసు.

మీబిడ్డ ఆరోగ్యమునకు
తల్లిపాలే అవసరము

పండిత నోరి రామశాస్త్రులవారి
క్షీరవర్ధని
తల్లిపాలను వృద్ధిచేయును
ఆయుర్వేద నిలయం, బెజవాడ.

Rs. 5000 REWARD

దిగంబర మునిపుంగవునిచే కనిపెట్టబడినది. రసవిసాదులు చేర్చక కస్తూరి, బంగారు, హిమాలయ పర్వత వనమూలికలతో ముసలితనము లోకములో లేకుండ చేయుటకు, వీర్యపటుత్వము లేనివారికి వీర్యశక్తి కలిగించుటకు, సంతాన ప్రాప్తిలేని స్త్రీలకు పుత్రభిక్ష పెట్టుటకు ప్రయత్నించి ఈ మహాయోగరాజము వెల్లడిచేయుట కవకాశము కలిగించితిమి.

గుణములేనిచో డబ్బు వాపసుచేతుము. గంటలో వీర్యవంతు గట్టిపరచి ఉల్లాసము కలిగించును. 60 మాత్రలు రు. 5, పూర్తిలంపు సెంటెడ్ క్రీము రు. 3 సీసా (పైఖర్చులు)
Dr. A. S. Murthy, Chicacole.

శ్రీదుర్గాకళామందిరము
బెజవాడ.
21-4-42 మంగళవారం
మొదలు

రంజిత్ వారి టాకీ ఫిల్ము
HOLI
హోలి
లేక
కామదహనం

మిస్టర్ మోతీలాలు, మిస్ కుర్షీద్

ఇందులో ప్రస్తుతము జరుగు యుద్ధరీలుకూడా తెలుగులో ప్రదర్శించబడును.

గర్భ నివారణకు, దంపతి-కలహ, హాని లేకుండా, నిశ్చయముగా పనిచేయును. శాశ్వతముగా ఆర్డరుకు రు. 4-4-0. తాత్కాలికముగా 6 మోతాదులకు రు. 1-4-0.

బహిష్టు సావకము, సులభమయిన ప్రసవము. 24 గంటలలో పూర్తిప్రసవము. వెల రు. 2-5-0. కాంట్రాక్టుకూడ తీసికొనబడును. రిజిస్టర్డు హార్కు కరపత్రమును చూడుడు.

జాలిపలు యింగ్లీషులో వ్రాయుడు.

KAVIRAJ M. KAVYATIRTHA (Jalpaiguri), Branch:70, CORNWALLIS ST., Calcutta.

మహాఖండార్ధకలేహ్యం 6,

అజీర్ణము పైత్యము వాతులు మొ॥వాటిని హరించి జీర్ణశక్తినికలిగించును. 15తు॥డబ్బి రు 1 వి. పి. తర 0-7-0 పి. ఎ. అండు కంపెనీ, ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

నోటీసు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

పార్సిలులు, సరకులు, రవాణాచేయుటకు మౌంటురోడ్డు, ట్రిప్లికేన్, ఎస్ప్లనేడ్‌లలో నున్న టౌన్ బుకింగ్ ఆఫీసులు వెంటనే తిరిగి తెరువబడు నని ఎల్లరకు తెల్పడమయినది. ఇదివరలో ప్రకటించిన వ్యాపారకాలపు నిబంధన మాత్రము అదేవిధముగా నుండును. పై ఆఫీసులందు సాయంత్రము 4-0 గం॥ ల తర్వాతను సెంట్రల్ స్టేషనునందు సాయంత్రము 5-0 గంటల తర్వాతను పార్సిలులు బుక్ చేయబడవు.

మద్రాసు, 21-4-42. } హెచ్. జి. కార్పెంటర్,
అక్టింగ్ చీఫ్ కమ్మర్షియల్ మానేజరు.

గంటల పంచాంగం

శ్రీచిత్రభానుసం॥ వైశాఖ శు॥ అష్టమి
1942 సం॥ ఏప్రిల్ 24 శుక్రవారం
శు॥ అ ఉ 7-57 పుర్వ ఉ 8-38 వర్జ్యం రా 10-7 మొ 11 49 కు.
శు॥ నవమి ఏప్రిల్ 25 శనివారం
శ॥ న ఉ 8 45 ఆశ్రే ప 10-1 వర్జ్యం రా 10-25 మొ 12-5 కు.

ఆంధ్రపత్రిక
1942 సం॥ ఏప్రిల్ 23-వ తేది
గురువారము

క్రిప్సు ఆత్మసంతృప్తి

సర్ స్టాఫర్డు క్రిప్సుగారు ఇంగ్లాండు చేరిన పిమ్మట పత్రికా విలేఖరులతో ప్రసంగించుచు, తన రాయబారము వలన, బ్రిటిషు ప్రభుత్వముయొక్క సదుద్దేశములు, అమెరికాకును, భారతీయులకును గూడ స్పష్టమైనవని సంతృప్తిని వెల్లడించినటుల దెలియుచున్నది. ఈ రాయబార ఫలితముల గురించి, అమెరికా ప్రజ లెటుల తలంచిరో తెలియదు. కాని, భారతీయులయందు మాత్రము, ఈ రాయబార ఫలితములు, బ్రిటను ఉద్దేశముల గురించి ఇదివరకు గల అనుమానములను మరింత అధిక మొనర్చినే గాని తగ్గింపలేదు. క్రిప్సుగా రీసంభాషణలయందు, అనేక మారులు రంగులు మార్చిరనియు, మొదట నంగీకరించిన హక్కులను, తరువాత, లేదని త్రోసివేసెననియు, కాంగ్రెసు అధ్యక్షుడు వెల్లడించెను; క్రిప్సుగారికి చిరమిత్రుడగు జవహర్‌లాలు నెహ్రూగూడ ఆంగ్లేయులలో ఎంత ఉత్తముడైనను గూడ భారత సమస్య వచ్చునరికి, గడ్డకట్టిన సామ్రాజ్యవాదివలెనే వ్యవహరించునని క్రిప్సు సంభాషణల తీవ్రముగ ఖండింపకతప్పినదిగాదు. ఆంగ్ల దేశము చేరిన పిమ్మట క్రిప్సుగారి ప్రసంగములు ఈయన మానసుల నేమాత్రము తొలగించుటలేదు.

ప్రస్తుత పరిస్థితులలో భారతదేశమున నూతన రాజ్యాంగము నేర్పరుచుట అసాధ్యమని క్రిప్సుగారు చెప్పుచు భారతీయ నాయకులే అట్టికోర్కెను దెల్పుచుదురని, దీనికంటె సత్యదూరమగు విషయ ముండదు. కాంగ్రెసు వారి సంభాషణలయందు, భావి భారతరాజ్యాంగమును గురించి చర్చించి యుండనేలేదని కాంగ్రెసు అధ్యక్షుడు దెలిపెను. క్రిప్సుగారు గూడ ఆ విషయము నంగీకరించి, యుద్ధకాలమున తాత్కాలికముగ కేంద్రప్రభుత్వమున జేయదగు మార్పులగురించియే వివాదము వచ్చెననియు, కేంద్రప్రభుత్వ కార్యవర్గపు శిఫార్సులను రాజప్రతినిధి మన్నించి తీరవలెనను సూచనకు తాను అంగీకరింపలేదనియు, జెప్పియుండిరి. ఈ మార్పునకు రాజ్యాంగ చట్టమును సవరింపనవసర మేమాత్రమును లేదు. దీనినిబట్టి చూడ, భారతదేశముపై అధికారమును వదలుకొనుటకు బ్రిటను అంగీకరింపకపోవుటయే ఢిల్లీసంభాషణలు విఫలమగుటకు కారణ మనువిషయము నంగీకరించుట కిష్టములేక—క్రిప్సుగా రిపుడు నింద నితరులపై వేయుటకు గాని యాలోపణలకు దొరకొని నటుల స్పష్టపడును. సంగ్రామము భారతసరిహద్దుల సమీపించిన కొలదియు, భారతీయులు తమదేశ రక్షణార్థము, తమంతట దాముగనే, యుద్ధప్రయత్నములకు తోడ్పడెదరనియు, అందుచే భారతీయుల సహకారముకొరకు ప్రత్యేకముగ నెట్టి రాజీప్రయత్నములను సాగింపనక్కరలేదనియు బ్రిటిషు ప్రభుత్వమువారు భావించి, ఈ రాజీప్రయత్నములనుపసంహరించుకొనియుండవలెను. కాని ఆ పద్ధతి యెంత అవివేకమైనదో, బ్రిటిషు ప్రభుత్వ మచిరకాలములోనే తెలిసికొనగలదు.

ఈ సందర్భమున, అమెరికా ప్రభుత్వ ప్రతినిధి యగు కర్నలు జాన్సన్‌గారు, భారతస్వాతంత్ర్యాదర్శము నెడల గన్నరచిన సానుభూతికి భారతీయులు యెంతయు కృతజ్ఞులు. భారతదేశరక్షణకు గాను, అమెరికను సైన్యము లపుడే ఈ దేశమున దిగెనను విషయమును ప్రకటించుచు, సంగ్రామానంతరము ప్రపంచమున "బానిసత్వ"మనునది లేకుండజేయుట అమెరికనుల ఆదర్శమని జాన్సన్‌గారు నుడివిరి. కాని ఆ యాదర్శ మెంతవరకు నెరవేరునో చెప్పుట కష్టము. గతమహాసంగ్రామ సమయమున గూడ, విల్సను అధ్యక్షుడు మహాశయుడు, ప్రపంచశాంతి రక్షణకు ఇట్టి సిద్ధాంతములనే ప్రకటించెను. కాని, మిత్రమండలి రాజ్యతంత్రప్రభావముచే, వర్సెయిల్సు సంధిపత్రముపై సంతకమొనర్పకుండగనే, ఆతడు స్వదేశమునకు మరలిపోవలసివచ్చెను. ఈసారి సంధి సమావేశమున, వ్యవహారములు ఇంకొక విధముగ జరుగునని నిశ్చయముగ జెప్పుట కెట్టి ఆధారమును గనుపింపదు. అంతియగాక, భవిష్యత్తు మాట యెటు లున్నను, భారతీయులు ప్రస్తుతము, తమదేశమును తాము రక్షించుకొనుటకు అవకాశము నొసగవలసిన దని కోరుచున్నారు. భారతీయుల కిందు సంబంధము లేనట్లు, ఈ దేశరక్షణము తమ బాధ్యత యని ఇంగ్లాండును, అమెరికాయును, ఇతరమిత్రమండలి దేశములును ప్రకటించుకొనుటకంటె భారతజాతికి అవమానమింకొకటి యుండదు. భారతదేశము నిట్టి యవమానకరమగు స్థితికి గురిచేయకుండ, దేశరక్షణాధికారమును భారతీయులకు వశపరచుటకు బ్రిటిషుప్రభుత్వము నంగీకరింపజేయుట అమెరికా ప్రభుత్వ కర్తవ్యము. నేటిపరిస్థితులలోనే వారటులచేయజాలనియెడల సంగ్రామానంతరము అమెరికా భారతదేశమునకు స్వాతంత్ర్యము నిప్పించగలదని తలంచుట దుస్సాధ్యము.

ఆహారధాన్యముల సాగు

ఆహారధాన్యముల సాగును హెచ్చించుకొనిననే దప్ప, ఈ దేశమునందలి ప్రజలు చాల క్లిష్టపరిస్థితులకు గురి గావలసివచ్చునని, ప్రభుత్వమువారు, కొన్ని నెలల క్రిందటనే అంగీకరించిరి. కాని, అపుడపుడు కొన్నిప్రకటనల గావించుటదప్ప, ఆహారధాన్యముల సాగును హెచ్చించుటకు ప్రభుత్వము వారింతవర కెట్టి ప్రయత్నములను గాని గావించినటుల దెలియదు. ఈ రాష్ట్రమున, ఇక రెండుమాసములలో, సాగు తరుణము సమీపించుచున్నది. ఆ తరుణము మించిపోయినయెడల, ప్రజలు గాని అధికారులు గాని చేయగల దెద్దియు నుండదు. అందుచే, ప్రభుత్వమువారు ఆహారధాన్యముల సాగును హెచ్చించుటకు చురుకుగ పనిచేయదలచినయెడల, ఈ లోపుననే చేయవలసియుండును.

ఈ సందర్భమున, ప్రభుత్వమువారనుసరింపదగిన పద్ధతుల గురించి, శ్రీ బి. రామచంద్రా రెడ్డిగారు గావించిన సలహాలు నిన్నటిపత్రికయందు ప్రకటింపబడెను. ప్రతిగ్రామమునందును గల బంజరులలో సాగులాయఖు భూములను, నిర్ణయించి, వానిని ప్రజలకొసగి, సాగుచేయునటుల అధికారులు ప్రోత్సహింపవలెననియు, సాగుఖర్చులకు గాను ప్రభుత్వమువారే పెట్టుబడి చేయవలెననియు అందు సూచింపబడెను. ప్రభుత్వమువారుగూడ ఇట్టి ఏర్పాటుల గావించెదమని ఇదివరకు ప్రకటించిరిగాని, ఇంతవర కాచరణయందుమాత్ర మెట్టిఫలితమును గనుపింపలేదు. ఇట్టిస్థితికి, జిల్లా అధికారులు ఎక్కువశ్రద్ధగైకొనకుండుటయు, ప్రజానాయకులను, రైతుప్రముఖులను ఈప్రయత్నమునతోడ్పడుట కాహ్వానించి యుండకపోవుటయు కారణమై యుండవలెను. ఈ విషయమున, చురుకుగ పని జరుగవలెననినయెడల, జిల్లా అధికారులు, రెవిన్యూ, పి. డబ్ల్యు. వ్యవసాయ, సహకారశాఖాధికారులను, ప్రజాప్రముఖులను సమావేశపరచి, ఆయాజిల్లాలయందు, సాగు అభివృద్ధికి వలయు ప్రయత్నముల సాగింపవలెను. పంట సరకులకు, తగిన వెలలులభించునని, రైతులకు ధైర్యము గొల్పుటకుగాను. యుద్ధానంతరము వరకును, ఇటీవల ఢిల్లీయందు జరిగిన ఆహారపదార్థముల కేంద్రసమావేశమువారు సూచించినటుల—కనీసపుధరలను నిర్ణయించి వానిని హామీచేయవలెను. సాగుతరుణము సమీపించుటచే, అధికారు లీవిషయమై వెంటనే చర్య గైకొనవలసియున్నది.

వ్యాఖ్యలు-విమర్శలు

—(5)—

నిన్నటిదినం వై. యం. సి. ఏ. యూజమాన్యాక్రింద శ్రీమాన్ రాజగోపాలాచారిగారొక సభలో మాట్లాడుతూ, రాష్ట్రపరిపాలనను గురించి చాలా ముఖ్యమైన అభిప్రాయాన్ని ఈ క్రిందివిధంగా వెల్లడించారు.

"అఖిలభారత సమస్య విషయం అలావుంచి, ప్రస్తుతం ఇక్కడ సాగుతూవుండే పరిపాలన నాకెంతమాత్రం యిష్టంలేదు. నేను ప్రధానమంత్రిగా లేనందువల్లకాదు నిశ్చయంగా చెబుతున్నాను కారణం అది కానేకాదు. అధికారవర్గం రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నదన్నది కూడా కారణంకాదు; ఇలాంటి పరిస్థితుల్లో, ఇలాంటి ప్రభుత్వం కింద ప్రజలు సుఖంగా జీవించలేరు. అసలు కారణం అదీ..."

* * *

పై విషయాన్ని విపులీకరిస్తూ రాజాజీ ఇంకా ఇలా అన్నాడు. "ప్రస్తుతం అధికారంలో వున్నవారు ప్రజలకు విశ్వసించి ప్రస్తుతం తామాక్రమించి వుండే పదవులను ప్రజలపరం చెయ్యాలి. ఇక్కడ ఈ ప్రభుత్వం మారి, వేరొక ప్రభుత్వం ఏర్పడాలి. ఈ మాట నేనిదివరకు చెప్పలేదు. శత్రుదాడి భయం లేనంతవరకు నే నీ మాట చెప్పలేదు. ఇదివరకూ యావద్భారతసమస్యాపరిష్కారం కోరాను. ముందు కేంద్రంలో యావద్భారతదేశానికి జాతీయప్రభుత్వమూ, అటుతర్వాతనే రాష్ట్రప్రభుత్వమూ కావాలని చెబుతూవచ్చాను అప్పుడీవిషయం అంత ముఖ్యంకాదు. అప్పుడు మనం తొందరపడవలసిన పనిలేకపోయింది. కాని, ఇప్పటి పరిస్థితి అలాంటిదికాదు. ఇప్పుడు శత్రువు దండెత్తివస్తాడన్న భయం ఏర్పడ్డది. మనమిప్పుడు గొప్ప ఆపదను ఎదుర్కోవలసి వుంది. అందుచేత మనకు ఇక్కడ ఇంతకంటే మంచి ప్రభుత్వం వుండాలి."

* * *

మదరాసు మాజీ ప్రధాన మాత్యుడు, మద్రాసు కాంగ్రెసు శాసనసభాపక్ష నాయకుడూ, అఖిలభారత కాంగ్రెసు వర్కింగు కమిటీ సభ్యుడూ అయిన శ్రీ సి. రాజగోపాలాచారిగారు పై అభిప్రాయాన్ని ప్రకటించింది. తగినంత కారణము వుండకపోతేనూ, తమ అభిప్రాయాన్ని అమలుజరపటానికి చాలినంత సన్నాహము చేయకుండానూ, ఇంతబాధ్యత గల పెద్దమనిషి నోటినుంచి ఈమాటలు వెలువడవు. ఇవాళేగ మదరాసు కాంగ్రెసు శాసన సభ్యుల సమావేశం జరగబోతున్నది. కాంగ్రెసు విధానం లో ప్రధానమైన మార్పును సూచించే పై అభిప్రాయాన్ని రాజాజీ నేటి సభలో ప్రవేశపెట్టకుండా వుండటం అసంభవం.

* * *

నిన్న సాయంత్రం శ్రీ రాజగోపాలాచారిగారు పై విధంగా ప్రసంగించారు. నేడు వుదయం మా సమకాలిక ఆంగ్లపత్రికలో ప్రత్యేక రాజకీయ విలేఖరి వొకరిల్లా రాస్తున్నారు:

"తప్పని సరియైనందువల్ల పాకిస్థాన సూత్రాన్ని ఆమోదించవలసిందిగా అఖిలభారత కాంగ్రెసు సంఘానికి శిఫార్సుచేస్తూ మదరాసు శాసనసభా కాంగ్రెసు పక్షంవారిచేత ఒక తీర్మానం ప్యాసు చేయించటానికి కొంతమంది గట్టి ప్రయత్నం చేస్తున్నారు. మదరాసురాష్ట్రంపైకి శత్రువు దండెత్తివచ్చే అవకాశాలుండటంచేత మదరాసులో ప్రజాప్రతినిధి ప్రభుత్వాన్ని స్థాపించటానికి అ. భా. కాం. సంఘంవారు అనుమతించాలి అనేకూడా పైతీర్మానంతో జతచేయబడవచ్చును."

* * *

నిన్నటి రాజాజీ ప్రసంగాన్నీ, నేటి ఈ పత్రికావిలేఖరి వ్రాతనూకలిపి చదివేట్టుంటే ఇవాళ జరిగే మదరాసు శాసనసభా కాంగ్రెసుపక్ష సమావేశంలోనూ, ఈ నెలాఖరులో జరగబోయే అఖిలభారతకాంగ్రెసుపక్ష సమావేశంలోనూ కాంగ్రెసు విధానాన్నిగురించి ప్రధానమైన సమస్యలు చర్చించబడబోతున్నట్టు గుర్తించవచ్చు. ఇంతయితవరకు నిజమో, వీటి వివరాలేవో తెలిసేంతవరకూ ఈ విషయమై అభిప్రాయం వెల్లడించడం మా వుద్దేశంకాదు.

* * *

రూటర్సువారి ప్రతినిధి ఐన కలనల్ జాన్సన్‌గారు న్యూఢిల్లీలో పత్రికావిలేఖరుల సభలో చాలా చాలా మాట్లాడాడు. పైకిచూస్తే జాన్సనుగారు అరమరాభ్యంతరాలు లేకుండా మనసిచ్చి మాట్లాడినట్టు కనబడుతుంది. కాని కొంచెం లోతుకుదిగి చూస్తే జాన్సనుగారు నాలిక మడతపెట్టి మాట్లాడినట్టు స్పష్టంకాకపోదు. పత్రికావిలేఖరు లడిగిన ముఖ్యమైన ప్రశ్నలన్నిటికీ జాన్సనుగారు కడునిపుణంగా జవాబులెగబెట్టారు. అందుచేతనే ఒక ప్రత్యేక విలేఖరి జాన్సనుగారి సంభాషణనుగురించి ఇలా రాశాడు:

"కలనల్ జాన్సన్ గారి సంభాషణయొక్క ప్రాముఖ్యత యావత్తూ వారు చెప్పినదానిలో కాదు; చెప్పకుండా విడిచిపెట్టినదానిలో వుంది."

* * *

'జాన్ ఫిలిప్సు' అనేవారు 'మెయిలు' పత్రికలో ఇలా రాస్తున్నారు. "మద్రాసులో ఇంతవరకేమీ జరుగలేదు. ఐనా ఈ ప్రాంతాల్లో ఐరోపియనుల భయోత్పాతాన్నిగురించి నేను అవమానంతో కుంగిపోతున్నాను."

రెవరెండ్ డి. ఆర్. జేజ్‌లీ అనేమరొకరిలా రాస్తున్నారు—"ఐరోపియన్ సంఘమే ప్రత్యక్షంగా తోడ్పడుకలాడి పరిగెత్తిపోతుంటే, అజ్ఞానులైన తక్కినవారినిగురించి ఆక్షేపించనక్కరలేదు. ఇంట్లో చాకిరిచేసే పనివాళ్ళందరినీ పిలిచి తొందరతొందరగా జీతాలిచ్చి పంపివేసినప్పుడు, లారీలతో ఐరోపియన్ స్త్రీలనూ, శిశువులనూ గాభరాగా వూరి వెలపటికి చేరవేసినప్పుడు, సుమాస్తాలు, బట్లరులు, కూలీలు వీరందరి ధైర్యంకూడా చెడిపోవటానికి సమస్తమూ చేసినప్పుడు భారతనాయకులూ, వారి కుటుంబాలు వచ్చి కోస్తా పట్టణాల్లో నివసించమని కోరటం సబబా?.....కొన్ని నెలల కిందట గవర్నరుగారి ముందు పచారుచేసిన ఆంబులెన్సు డ్రైవరు లేరీ? ఎక్కడికి పరుగెత్తి పోయినారు?"

* * *

బొంబయినగరంలో నివసించే ఐరోపియనులు ఏమైనా పరే నగరం వదిలి వెళ్లరని బొంబయి గవర్నరుగారు అభయ మిచ్చారు. మదరాసులో ఐరోపియనులు ఎందుచేత ఇలా పరుగెత్తి పోవలసి వచ్చింది. ఆ మాత్రం ధైర్యం చెప్పేవారు లేకనా?

మద్రాసుకు అపాయం లేదు

ప్రభుత్వకార్యాలయము తిరిగి రప్పింపబడును

మదరాసు, ఏప్రిల్ 22:—

ఈ నెల 11 వ తేదీని ప్రభుత్వంవారు చేసిన ప్రకటనలో మదరాసు ప్రమాదస్థితిలో వుందని వ్రాశారు. ఆ ప్రమాదస్థితి యిప్పుడు తొలగిపోయింది. గనక గవర్నమెంటు శక్తికలవేయిటులో ముఖ్యములైన భాగములను మరికొన్ని ప్రభుత్వ కార్యాలయాలను మళ్లీ మదరాసులో నేర్పరుచుటకు ప్రభుత్వంవారు నిశ్చయించినట్లు ప్రకటించిరి.

నెలరోజులలోగా యీ యేర్పాటులన్నీ పూర్తిఅవతాయి, బ్లాకవుటును నిలిపేవుద్దేశం యిప్పుడులేదు అని తెలియుచున్నది.

నేడు గవర్నరుగారి అధ్యక్షతను అడ్వైజరులసభ కోటలో జరిగెను.

రాష్ట్రాలలో జాతీయప్రభుత్వం అవసరం

దేశంపై శత్రుదాడిని నిరోధించుటకదే సాధనము

సి. రాజగోపాలాచారిగారి వివరణము

ఆలస్యానికి అవకాశం లేదను హెచ్చరిక

మద్రాసు, ఏప్రిల్ 22:—

సి. రాజగోపాలాచారిగారు, నిన్న సాయంకాలం వేపేరిలో క్రైస్తవసంఘము నందుపన్యసించుచు, రాష్ట్రాలలో పరిపాలనముఖ్యంగా యీరాష్ట్రంలో సంతృప్తికరముగాలేదనియు, జాతీయప్రభుత్వం స్థాపించియుద్ధం కొనసాగించవలసిన అవసరం ప్రజలకు బోధించినగాని, యీయుద్ధం ప్రజలయుద్ధంగా పరిణమించదనియు చెప్పిరి.

శత్రుదాడివలన ఉదయించే సమస్యలన్ని ప్రజాప్రభుత్వమే పరిష్కరింప గలదనియు, ఎట్టితరి ప్రస్తుతప్రభుత్వమును కొనసాగించుటచాల ప్రమాదకరమనియు చెప్పిరి.

సభకు హెచ్. జి. హాడ్సనుగారు అధ్యక్షత వహించిరి. రాజగోపాలాచారిగారు సుమారు 100 నిముసాలు ఉపన్యసించిరి. చరఉపన్యాసమగుసరికి చీకటయింది. బ్లాకవుటు కనుక దీపాలు లేవు. అందరు చీకటిలోనేనిశ్శబ్దంగావిన్నారు.

ఊరు విడిచిపోవుట

"ప్రస్తుత స్థితి" అను విషయమున కొద్దిరోజులక్రిందట ఉపన్యసించడం మరీ కష్టముగా నుండేది. అపుడు శత్రుదాడి భయముండెను. ఇపుడు కొంచెము శాంతించెను. ఇపుడు ప్రజలు ప్రమాదము లే దనుకోకపోయినా, భయపడి లాభము లేదని తెలుసుకొన్నారని చెప్పుచు రాజగోపాలాచారిగారు ఉపన్యాసము ప్రారంభించిరి.

మదరాసులో గవర్నరుగారు ప్రజలను పొమ్మనియు, రాజగోపాలాచారిగారు ఉండమనియు సలహా యియ్యనున్నందున, ప్రజలు గాభరాపడు చున్నారనియు, అట్లా జరుగవాదనియు ఉత్తర హిందూస్థానమున ఒక పత్రిక విమర్శించెను. అది సరికాదు. గవర్నరు చెప్పిన దానికి నేను చెప్పుచున్న దానికి వ్యత్యాసం లేదు. చెప్పేధోరణిలోనే వ్యత్యాసమున్నది. అనవసరమయిన వారు గుంపులుగ నగరాలలో తిరుగకూడదనియే నేను చెపుతున్నాను. మహాత్ముడు చెపుతున్నారు. గవర్నరుగారు అదే చెప్పుచున్నారు. మృత్యువు తాండవమాడుచున్నపుడు ఎక్కువమంది ఎదురుగాపోయి బలి అవరాదు. కాని మీకేదైనా పనియుంటే ఆ పని విడువరాదని నేనంటున్నాను. గవర్నరుగా రందుకు విరుద్ధంగా తెలుపలేదు. వారికి నగరరక్షణ బాధ్యతగలదు. అది సరిగ త్వరగ జరుగవలసియున్నది కావున ఎక్కువమంది ప్రజలుంటే వారిపని కష్టంగా నుండును. ఎక్కువమంది వూరులో తిరుగుతూవుంటే యిప్పటికన్న ఎక్కువమంది మిలిటరీ లారీలక్రింద పడిపోయే ప్రమాదంకూడా ఉండవచ్చు. (నవ్వు) పని లేనివారు ఎక్కువమంది యింకా వూరులో ఉన్నారని గవర్నరుగారి ఉద్దేశం. ఇచటిప్రజల జీవితవిధానం గవర్నరుగారికి తెలియదు. ఎవరు అవసరమయినవారో ఎవరుకారో వారికన్నా నాకు బాగా తెలియునుగావున, వారు చెప్పేదానికి నేచెప్పేదానికి కొంచెం వ్యత్యాసం వుండవచ్చును.

సరియైనసలహా కాదు

బాంబుపడకపోయినా, భయంకలుగగానే ప్రజలు పారిపోతారు. తమ దేశరక్షణ రహస్యములుగాని, శత్రుదాడి అవకాశముల గూర్చిగాని ప్రజలకు తెలియదు. మొదటిదానిగురించి చెపితే శత్రువుకి తెలిసిపోతుందని, రెండోదానిగురించి చెపితే ప్రజలు భీతిచెంది నిరుత్సాహపడతారని అధికారులు మనకు రెండింటిగూర్చి చెప్పరు. మనకాభోగట్టా అక్కరలేదుకాని, సరియైన సలహా కావాలి. ఏమిజరుగుచున్నదో తెలియనందున, జాతకాలపైని (నవ్వు) ప్రభుత్వచర్యలబట్టి ఊహించుకోవలసి వచ్చుచున్నది. అందులోనూ జాతకాలపై ఆధారపడడం, ఎక్కువ. ప్రభుత్వవారే కదలిపోతూవుంటే ప్రమాదం ఎక్కువ పని తెలిసింది, ప్రభుత్వము మారవచ్చు, రికార్డులు దాచవచ్చు, కాదనలేదు. కాని అవి ఎపుడు ఎట్లాచెయ్యాలి? ఏమంటే సమయాన్నిబట్టి కొన్నిచర్యలకు కావలసిన ఫలితం కన్న విపరీత ఫలితం చేకూరును ప్రజలను భయపెట్టాలను ఉద్దేశం గవర్నరుగారికి యెంతమాత్రంలేదు. కాని దాడి రానున్నది, పనిలేనివారు పొండని చెప్పి ప్రభుత్వంవారే కదలిపోగానే, ప్రజలభయం యెక్కువయింది.

ఇండియాలో పరువుప్రధానం, పరువుపోతే అంతాపోయినట్లే. దేశంలో వివిధసంఘాల పోట్లాటలనే అణచలేని కొద్దిమంది, దేశం పరిపాలింపవలసియున్నది. కావున పరువు గాంభీర్యంపైనే ఎక్కువ ఆధారపడియున్నపుడు అది ఏమాత్రం తగ్గిపోకుండా ప్రభుత్వం వారు చూచుకోవలసియుంది. పరువు కాస్త పోయిందన్నా ప్రమాదం ఎక్కువయిందన్నమాటే. అందుకే ప్రభుత్వోద్యోగులు తమ స్థానాలలో నుండవలసింది. రెండువారాలక్రిందట జరిగిన స్థానం మార్పులు కొన్ని నెలలక్రిందట నెమ్మదిగా జరుగవలసింది. జపాను శత్రువు ద్రోహం చేస్తాడన్న ఆలోచన జపాను యుద్ధంలో దిగినపుడే తెలియదా? అందుచే నెమ్మదిగా పద్ధతిప్రకారం అందరు కదలడం జరుగవలసియుండెనుకాని, అన్ని ఒకనాడు కప్పుపోసుకొని ఎత్తుకపారిపోవడం బాగులేదు. చేసేపనిలో చెప్పే ధోరణిలో వ్యత్యాసం వుందని నే మొదట సూచించిందిదే. అవసరమయినవారిని ఉండమని చెప్పడం అవసరంగాని, అవసరంలేనివారిని పొమ్మనిచెప్పడం అవసరంకాదు. మదరాసులో అందరూ వుండాలని చెపితే, అవసరమయిన కొందరేనా వుంటారని నావుద్దేశం. గవర్నరుగారు చెప్పేదానికి నే చెప్పేదానికి అదే భేదం.

సేనాని ఉపన్యాసం

నిన్నరాత్రి సేనాధిపతి వావెలుగారు ప్రస్తుతస్థితిగురించి స్పష్టంగా బాగుగచెప్పిరి అంతకుమించి నేనేమి చెప్పలేను. నేచెప్పదలచినట్లే వారు చెప్పిరి. 20 విమానాలు మదరాసుపై దాడిచేసినా ప్రజలు సరిగా దాగొని రక్షణవిధానం అనుసరిస్తే నష్టం ఎక్కువ యుండదు. మదరాసుప్రజలు 7 లక్షలలో 200 చనిపోయినా, వారిబంధువులకు చాల కష్టంగా నుండవచ్చునుగాని, అదో పెద్దనష్టంకాదు. ఇండియాలో 10 కోట్లమంది చనిపోయినా యింకా 30 కోట్లు మిగులుతారు. గవర్నరులు, కార్యదర్శులు బ్రిటిషువారు భారతీయులు ఎవరిపనియందు వారుండాలి. తెల్లవారువెళ్లిపోతున్నారన్నవదంతి వావెలుగారు విన్నారో లేదో. విమానదాడి ప్రజలయందు భయంకలిగించి రెచ్చగొట్టుటకే శత్రువులు జరుపుతారు. ప్రజలనుచంపడం శత్రువు ముఖ్యోద్దేశంకాదు. వారి మనోధైర్యం చెడగొట్టడం ముఖ్యోద్దేశం. అందుచేత పారిపోతే వెంటపడతాడు. నిలచియుంటే, వారిపై బాంబులువేయడం వృథా అనుకొని ఊరుకుంటాడు. అందుచే ధైర్యంగా నిలచియుండడం కొప్పతనమే గాక, లాభంకూడాను. ప్రమాదంలోకి ఎవ్వరు పోరాదుగాని, భయపడి పారిపోరాదని చెప్పగోరెదను. అది మరీ ప్రమాదం.

దేశరక్షణ బాధ్యత

దేశరక్షణబాధ్యత తనదని జనరలు వావెలుగారు అన్నారు, అది వారిదికాదు ప్రజలది. వావెలుగారు యింకో దేశం ప్రజలరక్షణకు బాధ్యులు, కనుక పరోక్షముగా ఆత్మరక్షణకే యీదేశరక్షణ బాధ్యత వహించుచున్నారు. మనవిషయం అట్లు కాదు. వావెలుగారు మలయానుండి వచ్చేనేరు, సింగపూరువిడిచేరు, బర్మావిడిచేరు, పింఛను తీసుకున్నాక ఇండియాకూడ విడుస్తారు. కాని భారతీయులెక్కడికి పోగలరు? కనుక దేశరక్షణబాధ్యతతో ఆత్మరక్షణాంశముకూడ యిమిడియుంటే, పారిపోయే అవకాశంలేనందువల్ల రక్షణకార్యం యింకా శ్రద్ధగ దిట్టంగ జరుగగలదు. జపానువారు పొరబాటుచేసి ఇండియాలో దిగడమేవచ్చే వారిశక్తి అంతాయిక్కడే అణగిపోయి ఓడిపోతారు. అపుడు ఇండియాయేకాదు, ప్రపంచంగూడ రక్షింపబడగలదు. ఇండియాను ఆక్రమించడం కష్టము. ఒకవేళ దిగినా చికాకు భయం కలిగించడానికి మాత్రం యీ దేశంలో జపాను వారు దిగగలరు. వావెలుగారి ఉపన్యాసం కొంచెం శ్రద్ధగ చదివితే శత్రువు దిగే ప్రమాదం తొందరలోనే రాగలదని అనిపించును కాని అంత దగ్గరలో లేదు. అంత ఎక్కువైనదికాదు. ప్రజలీయుద్ధం తమదేయని భావించుచో శత్రువుకి ఏ విధమగుసహాయం చేయరు పరికదా ఎదిరించుటకు సర్వశక్తులు వినియోగించి తరిమేస్తారు.

ప్రజల యుద్ధంగా మార్చాలి

కొందరు యువకులు రాజకీయ పరిస్థితులు యిట్లున్నా గూడ జాతీయత్వం స్థాపింపబడక పోయినా గూడా సైన్యంలో చేరియున్నారు. కాని రాజకీయ సమస్య పరిష్కరింపబడినచో యింకా ఎక్కువమంది చేరి తమ యుద్ధమే యిదియని భావింతురు. లేపు కాంగ్రెసు, ముస్లిములీగు, జస్టిసు పార్టీ, నిమ్నజాతుల సంఘము, హిందూ మహాసభ, మహారాష్ట్రలీగు, కక్కరులు అందరు కలసి, మేమంతా యుద్ధములో చేరేం అంటే, గ్రామంలో ప్రతివాడు తాను యుద్ధములో యున్నట్లే భావిస్తాడు. అపుడే శత్రుయత్నములు విఫలమగును. ప్రజలు చేరనన్నచో బ్రిటిషు సైన్యము యీ దేశరక్షణ భారం వహించుట చాల కష్టమగును. మనమంతా అందులో చేరాలి. మనము అందుంటే జపానుదాడిభయం శాంతలేదు. మనము లేకుంటే దాడిభయం కొంతఉంది. ఈ విషయంలోనే తగవువచ్చింది.

అందువల్లనే దేశంలో పరిస్థితులన్ని తారుమారయినాయి. ప్రభుత్వవర్గంలో ప్రజలుంటేగాని, యుద్ధంలో తాము చేసినట్లు దేశరక్షణబాధ్యత తమకున్నట్లు ప్రజలు భావించరు. రాజకీయపరిష్కారం సులభమయిందికాదు. అనేక వర్గాలను సంతృప్తిపరచాలి, భిన్నతత్వాలను సమన్వయింపజేయాలి, మిత్రులపై చాల విసుగుగ ఉంటుంది. కాని రాజకీయ పరిష్కారం జరుగంది ఇండియా రక్షణ చేయజాలము. నెహ్రూగారు దేశరక్షణ కార్యభారం వహించుటకు చాల తొందరపడుచున్నారు. ఆ విషయంలో వారు చాల పట్టుదలగా వున్నారు. కనుకనే అట్లు ప్రకటించుచున్నారు. ఆ ప్రకటనలు కొందరికి అర్థంకావంటున్నారు. రాజకీయ సమస్యాపరిష్కారం వీలయితే యిపుడు నిలిపేనేనా, దేశరక్షణ భారం వహించాలని వారి యుద్దేశం. కాని అట్లా వీలుపడలేదు.

క్రిప్సుగారి రాయబారం విఫలమయింది. ఇండియాకు అంతకన్న మంచి మిత్రుని బ్రిటిషువారు పంపజాలరు. అతడు గూడ విఫలుడయ్యెను. అందుకు ఎవరిది తప్పో చెప్పజాలము.

కేంద్రమున జాతీయ ప్రభుత్వం స్థాపింపబడింది, రాజకీయసమస్య పరిష్కారం కాంది ఏమి లాభంలేదు. జనరలు వావెలుగారు సమర్థులు సేనాని. భారతీయసైన్యం గూడ మంచి ఆరితేరినదే, అయినా ప్రజల సహాయం లేనిది కార్యభారం వహించుట చాల కష్టమని వావెలుగారే అన్నారు. కావున యిపుడు కేంద్రప్రభుత్వమునందును. రాష్ట్రాలలోను పరిస్థితులు సంతృప్తికరంగా లేవు.

రాష్ట్రంలో మార్పు అవసరం

"భారతప్రభుత్వం విషయం అట్లున్నా, రాష్ట్రాలలో ప్రస్తుత ప్రభుత్వం కొనసాగరాదు. నేను ప్రధానిగా ఉండలేదని అట్లంటాను అనుకోకండి. నిరంకుశవర్గం పాలిస్తున్నదనిగూడ కాదు, ప్రజలీప్రభుత్వంక్రింద సుఖంగా నుండలేరని అట్లు చెప్పుచున్నాను. ప్రజలు చాలకష్టాలు అనుభవించవలసి వస్తున్నది. మహాఘోరం. వారి కదంతా తెలియదు. అధికారులకు కొంచెం ఎక్కువ తెలిసియుండును. ప్రజలు దీనిగురించి ఏమనుకుంటున్నారో దాన్నిబట్టి ఏమిచేయాలో మనకు తెలిసినట్లు, ప్రభుత్వోద్యోగులకు తెలియదు. అంతా త్వరలో గందరగోళం అవుతుంది. ప్రస్తుత ప్రభుత్వాన్ని కొనసాగించుట చాల ప్రమాదం. ఇక్కడ మరో ప్రభుత్వం ఉండాలి. ఈ మాట నేనిదివరకు అనలేదు. శత్రుదాడి

(4 వ పేజి చూడుడు)

పాకిస్థాను కంగీకారము!

జాతీయ ప్రభుత్వ నిర్మాణావసరము

మదరాసులో ప్రజాహిత ప్రభుత్వం

మద్రాసు శాసనసభల కాంగ్రెసుపార్టీ తీర్మానము

మద్రాసు, ఏప్రిలు 23:—

నేడీచట సమావేశమైన మద్రాసుశాసనసభల కాంగ్రెసుపార్టీలో యీక్రిందితీర్మానము నుపపాదింపబడెను. చర్చ జరుగుచున్నది.

1. జాతీయప్రభుత్వనిర్మాణమునకు చేసిన ప్రయత్నములు భగ్నమైనందుకు మద్రాసు శాసనసభల కాంగ్రెసుపార్టీ విచారమును దెలుపుచున్నది.

2. కేంద్రమున జాతీయప్రభుత్వ నిర్మాణమునకు గల ఆటంకము లన్నింటిని తొలగించుట దేశక్షేమమునకు ముఖ్యమును అవసరమును అని యీసభవారు తలంచుచున్నారు.

3. అందుకుగాను ముస్లింలీగు భారతదేశమంతయు కలసి ఒక చర్య దీసుకొనుటకు అఖండ భారతదేశమునుండి కొన్ని ప్రదేశములను వేరుజేసుకొను హక్కును గోరియున్నకారణముచేత, ఈహక

భారతదేశసమస్యను పరిష్కరించుట అసాధ్యము కాదు

రాయబారములవిషయమై క్రిప్సు సింహావలోకనం

ప్రాత అవిశ్వాసములవలన కలిగిన అంతరాయము

ముందుసూచన భారతదేశమునుండి రావలెను

లండను, ఏప్రిలు 22:—

"యుద్ధసమయమున భారతసమస్యను పరిష్కరించుట అసాధ్యమని నేను తలంచుట లేదు. క్రొత్త సూచన భారతదేశమునుండి రావలసియున్నది. ఇప్పుడు క్రొత్త రాజ్యాంగ విధానము నిర్మించుటకు వీలులేదు. ఈ రాయబారములవలన బ్రిటిష్ ప్రజలయొక్కయు, బ్రిటిషు ప్రభుత్వముయొక్కయు సద్భావము భారతప్రజలకు స్పష్టమైనది." అని పత్రికా ప్రతినిధులసభలో సర్ స్టాఫర్డు క్రిప్సుగారు చెప్పిరి.

సర్ స్టాఫర్డుగారి రిట్లు చెప్పిరి:—

నా రాయబారముయొక్క నికరఫలితము లేవో క్లుప్తముగా తెలియజేయుట ఉపయుక్తముగా నుండునని తలతును.

మొదటిది:-ముఖ్యవిషయమేమనగా యుద్ధమంత్రివర్గమువారొక నిశ్చితమైన విధానమును తయారుచేసి భారతనాయకుల సలహాపై భవిష్యద్భారతసంబంధముల పరిష్కారమునకై ప్రాతిపదిక వేయదలచిరి. మరియు ప్రస్తుతసమయమున దేశమును రక్షించు కష్టకార్యమునందు భారతనాయకులు సహాయముచేయ వీలు కలిగింపదలచిరి.

రెండవది:— ఈమాటు రాయబారములను క్రొత్తపద్ధతిమీద జరిపితిమి. భారతనాయకులను లండను పిలిపింపకుండ యుద్ధమంత్రివర్గమువారి విధానమునుగూర్చి భారతనాయకులతో చర్చించి, అది వారికి సమ్మతముగా నుండునేమో కనుగొనుటకుగాను యుద్ధమంత్రివర్గ సభ్యులొకని మనము భారతదేశము పంపితిమి. ఇట్టి ప్రణాళికను సామాన్యముగా భారతీయులంగీకరింతురు లేదా నిరాకరింతురను విషయము మనకు తెలిసినదే. ఎందువలననగా ప్రస్తుత భారతదేశ పరిస్థితులలో తక్కినవారు నిరాకరించు ప్రణాళికను భారతీయులలో హెచ్చుమంది అంగీకరింపరు. ప్రజలలో నధికసంఖ్యాకులు ఒకప్రణాళికను నిరాకరించి, తక్కినవారు దాని నంగీకరించుచో, అంగీకరించువారు బ్రిటిషు సామ్రాజ్యతత్త్వమునకు దాసులని యందురు.

మూడవది:—ఈ రాయబారములవలన స్థితిగతులు చాలవరకు స్పష్టమైనవి. యుద్ధానంతరము భారతదేశ భవిష్యత్తు విషయమై బ్రిటన్ అవలంబింపదలచిన వైఖరిని భారతదేశమునకు మాత్రమేగాక, బ్రిటిషు ప్రజలకు, అమెరికామున్నగు ప్రజలకుగూడ స్పష్టముగా నిర్ద్వంద్వముగా తెలుపబడినది.

నాల్గవది:—ఈ రాయబారముల మూలకముగా బ్రిటిష్ ప్రజలయొక్కయు, బ్రిటిషు ప్రభుత్వముయొక్కయు సద్భావము బ్రిటిష్ ప్రజలకు స్పష్టమైనది.

రాయబారములు భగ్నమైనందుకు కారణము

వారినేరమువలన రాయబారములు భగ్నమైన వని వీరు విరినేరమువలన రాయబారములు భగ్నమైనవని వారు భారతదేశములో కొంతకాలమువరకు వివిధపార్టీలు చెప్పుచుందురనుట నిస్సంశయము. రాయబారములలో పాల్గొనిన ప్రతివాడు తమవైఖరిని సమర్థించుకొనుటయు, తప్పు తమదికాదని చెప్పుటయు సహజము. నేనుమాత్రము తప్పెవ్వరిమీదపెట్టను. నామీదనే పెట్టుకొందును. ప్రస్తుత మీసమస్యను పరిష్కరించుటకు పూర్వచరిత్ర, పూర్వపాటుపులు అడ్డువచ్చిన వనితలతును. ఇట్టి పరిష్కారము జరుగుటకు ప్రస్తుతసమయము అనుకూలమైనది కాదు. భారతదేశసమస్య పరిష్కరించుట సులభము కాదు. వాలకోజులనుండియు పరస్పర అవిశ్వాసముతో నిండియున్న వాతావరణమును హఠాత్తుగా మార్చి విశ్వాసముకలుగజేయుట సాధ్యముకాదు. కష్టస్థితిలో వివిధమతముల వారికి సహకారభారముండవలసినచో యిట్టి విశ్వాసమొండొరులపై కలుగుటవరమని వీరుగా చెప్పనవసరములేదు. ప్రస్తుత రాయబారములు విఫలమగుటకు పూర్వఅవిశ్వాసముచే కారణము. పూర్వ అవిశ్వాసముల ఫలితముగా ప్రస్తుతమునను, భవిష్యత్కాలమునను గూడ అవిశ్వాసము ప్రబలుట సహజము. యీ అవిశ్వాసము కొంతవరకు తగ్గినదనియే నేను తలతును. యుద్ధమంత్రివర్గీయులు చేసిన పనివలన కొంతమేలు కలిగినదని చెప్పవచ్చును.

పరస్పరము నిందమోపుకొనుట నా కెంతమాత్రము యిష్టములేదు. భారతనాయకుల యిబ్బందులు నాకు తెలియును. ప్రస్తుతయేర్పాటుల విషయము, భవిష్యత్ స్వప్నవిషయము ఒకజంబికకుదురుటకు కల ఆటంకములు నాకు బాగుగా తెలిసియున్నవి. ఈ విభేదములను తొలగింప వీలు కావందుకు నేను దుఃఖించుచున్నాను. ఈ విభేదములను తొలగించుకొనుటకు భారతనాయకులు తమచేతనైనదంతయు చేసిరనియే నేను తలచుచున్నాను. ఒకానొక సమయమున మాకు చాల సన్నిహిత భావము కలిగినట్లు కనబడెను. కాని రాజీ కుదురదగినంత సన్నిహిత భావము కలుగలేదు.

దేశరక్షణవిషయమై నాయకులవైఖరి

ఇప్పుడు సమస్య రాజకీయసమస్యకాదు. దేశరక్షణకు సంబంధించిన సమస్యయైయున్నది. తమ దేశరక్షణములో సర్వశక్తులతోడ్పడుదుమని చాలమంది నాయకులు నాకు వాగ్దానము గావించిరి. ఈ రాయబారములు దేశరక్షణకు తోడ్పడునియే నేను నమ్ముచున్నాను. ఈ నాయకులు భారతప్రభుత్వములో చేరకున్నను, అనధికారరీత్యా దేశరక్షణకు తమ శక్తికుంచనలేకుండ సహాయము గావించెదరు.

కనుక ఈ రాయబారముల పర్యవసానం నాకు నిరుత్సాహము కలిగించుటలేదు. ప్రోత్సాహమే కలిగించుచున్నది. తగినంత ప్రోత్సాహకరముగామాత్రముండకపోవచ్చును. కాని మనమూరకుండినచో నేర్పడియుండెడు స్థితికులకంటె ప్రస్తుత పరిస్థితులు చాల ప్రోత్సాహకరముగా నున్నది.

కామన్సుసభవారి హర్షధ్వానములు

లండను, ఏప్రిలు 22:—

భారతదేశము నుండి తిరిగివచ్చిన తరువాత మొదటిసారి సర్ స్టాఫర్డు క్రిప్సుగారు నేడు కామన్సుసభలో ప్రవేశించినప్పుడు సభవారు హర్షముతో కరతాళధ్వనులు గావించిరి. ఆయన యిప్పుడు మరల సభానాయకత్వమును స్వీకరించును.

పార్లమెంటులో రాబోవువారము చర్చ

లండను, ఏప్రిలు 22:—

'మీరు నన్ను ప్రశ్నింపవచ్చును. కాని ఆ ప్రశ్నలకు ప్రత్యుత్తర మొసంగ నేను నిరాకరింపవలసివచ్చును. నేను వెంటనే ప్రధాని మందిరమునకు బోవలసియున్నది.' అని తనకు మార్తియసు పెగ్గీ క్రిప్సుకన్యతో భారతదేశము నుండి తిరిగి వచ్చిన సర్ స్టాఫర్డు క్రిప్సుగారు చెప్పిరి.

ఈవారము సర్ స్టాఫర్డు క్రిప్సు ప్రకటన చేయవచ్చును. భారతదేశ విషయమై చర్చ రాబోవువారము జరుగును అని క్రిప్సు కార్యదర్శి చెప్పెను.

ఇండియామంత్రి ఎమెరీగారు, క్రిప్సుపతి, పార్లమెంటరీ కార్యదర్శి స్ట్రాస్ గారు, క్రిప్సు ఆంతరంగిక కార్యదర్శి టాప్‌హోముగారు చాలమంది పత్రికా ప్రతినిధులు స్టేమనులో క్రిప్సుగారి నాహ్వానించిరి.

క్రిప్సురాయబారము సర్ ఫ్రెడ్రిక్ వైటు ప్రకటన

లండన్, ఏప్రిలు 22:—

ఇదివరకు భారతశాసన సభాధ్యక్షుడుగాను, పార్లమెంటు సభ్యుడుగా నుండి నట్టి సర్ ఫ్రెడ్రిక్ వైటు క్రిప్సు రాయబారము విషయమై ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు.

క్రిప్సు రాయబారము విఫలమయ్యెనని కొంద రనుచున్నారు. కాని అది జయప్రదము కాక పోయినను నిష్ఫలము మాత్రము కాదు. సర్ స్టాఫర్డు క్రిప్సు ప్రకటనకై మనము వేచియున్నాము. వీనను, రెండు విషయములు మాత్రము స్పష్టము (1) బ్రిటెను సద్భావము, భారతదేశములో బ్రిటిషువారి ఉద్దేశ్యములు ప్రపంచమునకు స్పష్టమైనవి. (2) భారతదేశసమస్యను పరిష్కరించుట కష్ట సాధ్యము. సిద్ధాంతి రూపమున ప్రకటనలు గావించుటవలన నది పరిష్కారము కాదు. భారతీయులు ఒక్కచోటికి చేరి చర్చించినగాని అది పరిష్కారముకాదు మరి రెండు విషయములుగూడ గమనింపదగియున్నది. (1) సర్ స్టాఫర్డు క్రిప్సుగారు తనతో తెచ్చిన ప్రణాళిక విషయమై చెప్పిన విషయములు బహుప్రల్పము (2) ఉత్తరోత్తర పరిష్కారము చేసిదమని హామీ యిచ్చుటకై ప్రస్తుత సమయమున యుద్ధ నిర్వహణమునందు భారతజాతీయ నాయకులకు యెక్కువ అధికారము లొసంగ వీలుసనాయను ప్రశ్నపై రాయబారములు స్తంభించినవి. ఇట్లు చేయుటలో గల యిబ్బందులను సరిగా గ్రహించినవారులేరు. శత్రువు భారతదేశద్వారములవద్ద నుండుటచే యిట్లు చేయుట సమాదంతో కూడియున్నది. భారతదేశమున కంతప్రమాదము లేకపోయినను ఒకవైపున కాంగ్రెసువారికోర్కెల నంగీకరించుచు మరియొకవైపున భారతదేశ రక్షణబాధ్యతను వహించుట శక్యముకాదు.

రాయబారము విషయమై ప్రధాని సర్ స్టాఫర్డు ప్రకటనలు చేయువరకు మనము అభిప్రాయము ప్రకటింపరాదు. కాని స్థితిగతులు పూర్తిగా మారివచనుటప్పట్టను. భారతదేశ సమస్యవిషయమై బ్రిటిష్ ప్రభుత్వవైఖరి భారతదేశమునకు ప్రపంచమునకు బాగుగా తెలియునట్లు సర్ స్టాఫర్డుగారుచేసిరి. ఈ వాగ్దానములకు వ్యతిరేకముగా ఏ బ్రిటిష్ ప్రభుత్వము చేయదు.

ప్రధాన సమస్యకు క్రిప్సు ప్రత్యుత్తరమొసంగలేదు

(మా ప్రత్యేకవిలేఖరి)

లండన్, ఏప్రిలు 23:—

నేడు పత్రికాప్రతినిధుల సభలో క్రిప్సుగారు ప్రశ్నలకు ప్రత్యుత్తరము లొసంగిరి. భారతదేశములో తాను చేసిన పనివిషయమై ప్రారంభమున ఆయన రేనిమిషములు ముచ్చటించెను. భారతదేశమునుండి వెళ్లిపోవుచు చెప్పిన ధోరణిలోనే ఆయన మాట్లాడెను. భారత, బ్రిటిషు, అమెరికను పత్రికాప్రతినిధులప్రశ్నలకు ఆయన 50 నిమిషములపాటు ప్రత్యుత్తరము లొసంగెను. కాని ప్రధాన సమస్య విషయమున, అనగా వెంటనే భారతప్రజలకు అధికారము, బాధ్యత సంక్రమింపజేయుట యెందుకు వీలుకాలేదుఅను ప్రశ్నకు ఆయన యిచ్చినప్రత్యుత్తరములు పత్రికాప్రతినిధులకేమాత్రము నచ్చలేదు.

కేంద్ర శాసనసభకు బాధ్యత వహించు జాతీయ మంత్రివర్గము నేర్పరిచియుండవచ్చును గదా యని పత్రికా ప్రతినిధులు సూచింపగా యిందుకు రాజ్యాంగ విధానములో నసేకమార్పులు చేయవలసి వచ్చుననియు, యుద్ధసమయములో నీమార్పులు చేయుట వీలుకాదని రాజకీయ నాయకులందరు నంగీకరించిరనియు ఆయన చెప్పెను. పత్రికాప్రతినిధులు మరికొన్ని ప్రశ్నలువేయగా తాను మొదట చెప్పిన దానిని ఆయన మార్చుకొనెను. ఇట్టి మార్పులు చేయవీలులేదని జిన్నా స్పష్టముగా చెప్పెను. నెహ్రూగారు జిన్నాతో 'నీకీభవించినయే నాభావము' అని ఆయన చెప్పెను.

యుద్ధపరిస్థితులని సాకు చెప్పి మార్పులు చేయకపోయిరనియు, భారతదేశ ప్రజల కోర్కెల నంగీకరించి, మార్పులు చేయవలసిన స్థితికలుగుననియు డెయిలీ హెరాల్డుకు ఇది వరకు సంపాదకుడుగా నుండిన విలియమ్ మెల్లర్‌గారనిరి.

మరియొకప్రశ్నకు ప్రత్యుత్తరమొసంగుచు ప్రస్తుత భారత ప్రభుత్వము ప్రజలకు బాధ్యత వహించు ప్రభుత్వము కాదని సర్ స్టాఫర్డు క్రిప్సుగా రంగీకరించిరి.

* * *

మరియొక ప్రయత్నము జరుగునా?

రాజప్రతినిధి కౌన్సిలు సభ్యులు విజ్ఞాపన తయారు చేయుచుండుట

న్యూ ఢిల్లీ, ఏప్రిలు 22:—

క్రిప్సు రాయబారములు విఫలమగుటను గూర్చియు, వెంటనే జరుగవలసిన దానిని గూర్చియు రాజప్రతినిధి కార్యవర్గమునందలి భారత సభ్యులు విజ్ఞాపనము తయారు చేయుచున్నట్లు తెలియుచున్నది. ఒకరిద్దరి సభ్యుల వైఖరిమాత్రము సందేహాస్పదముగా నున్నది. రాజప్రతినిధి డిక్రాదూనులో విశ్రాంతి గైకొనుచున్నాడు. కాని ఆయనరాగానే రాజ్యాంగ సమస్య విషయమై భారతసభ్యులు విజ్ఞాపనలు గావించునట్లు కనబడుచున్నది. ఆచారములవలన జాతీయమంత్రివర్గాంగీకారసంతృప్తిపరుప వీలగుటచే, కేంద్రప్రభుత్వమునందును, రాష్ట్రీయ ప్రభుత్వములయందును తాత్కాలిక ప్రభుత్వ మేర్పరుచువిషయమై ఒడంబడికకు వచ్చుటకు గాను మరల ప్రయత్నములు జరుగవలెనని వారు తలచుచున్నారు.

నెహ్రూ మున్నగువారి వైఖరి. పైవారికి ముఖ్యముగా అమెరికా ప్రతినిధులకు బాగుగా నచ్చినది. కనుక ప్రస్తుత విషమ సమయమున భారతదేశమును శత్రువుల బారినుండి రక్షించుటకు జాతీయ ప్రభుత్వ మేమిచేయగలదో వారు స్పష్టపరిచిరి. క్రిప్సు పొరపాటు సవరింపదలచువారికి వారు బలము చేకూర్చిరి.

భారతదేశము విషయమై అవలంబించు వైఖరి విషయమై లండనునుండి వైఖరి విషయమై అవలంబించు వైఖరి విషయమై లండనునుండి వర్తమాన మేమియు రాలేదు. రాజప్రతినిధి కార్యవర్గములో ఖాళీలకు క్రొత్తవారిని నియమించు విషయముగూడ యేమియు తెలియలేదు. భారతసమస్య విషయమై అమెరికా ప్రతినిధి జాన్సన్‌గారు శ్రద్ధవహించుచున్నారనియు, త్వరలోనే ఆయన ప్రెసిడెంటు రూజవెల్టుగారికి యిందువిషయమై తెలుపునని యు స్పష్టమైనది. యుద్ధములో భారతదేశము ముఖ్యమగుట చేత, భారతసమస్య మిత్రమండలి వారికందరికి చాల ప్రధానమైనది. ఆస్ట్రేలియా ప్రతినిధి షెర్ట్రాము స్టీవెన్సుగారుగూడ జాన్సన్ గారి అభిప్రాయములే కలిగియున్నాడు. అమెరికా సం॥ రా॥ ప్రతినిధి, చీనా, ఆస్ట్రేలియా ప్రతినిధులు సమష్టిగా విజ్ఞాపనం గావించుచో ఫలితములు కలుగకపోవు. కామన్సుచర్చకై ప్రస్తుతము ఢిల్లీయందలి ప్రముఖులు యెదురుచూచుచున్నారు.

ఫ్రెంచికోస్తాపై బ్రిటిష్ సేనల దండయాత్ర

—(1)—

జర్మనుసేనలు వెనుకకు తరిమివేయబడెను

లండను, ఏప్రిలు 22:—

మిత్రమండలి యుద్ధకార్యాలయమునుండి యీ కిందివార్త ప్రకటింపబడెను:—

ఏప్రిలు 22 తేదీ బుధవారము నాడు ఫ్రెంచికోస్తా బొలోను చేవుద్దర బ్రిటిషు పటాలములు కోస్తీ తిరిగివచ్చెను. ఆ ఫ్రెంచి కోస్తామీదనున్న జర్మను పహరాసైనికులను బ్రిటిష్‌సైనికులు వెనుకకు తరిమివేసిరి. కోస్తా దుర్గమస్థానములలోనికి బ్రిటిష్ సైనికులు చొచ్చుకొనిపోయిరి. బ్రిటిషుసేనలు 2 గంటలసేపైన పిమ్మట వెనుకకు మరలివచ్చిరి. బ్రిటిషుసైనికులు జననష్టము స్వల్పము. ఈ బ్రిటిషు పటాలము వెంట బ్రిటిషు యుద్ధనౌకలు కొన్ని వెళ్లెను. అచట ఫ్రెంచి కోస్తావద్దనున్న శత్రునావలతో కొంతసేపు పోరాడెను. ఒక జర్మను నావ చాలా ఎక్కువగా నష్టపరచబడెను. మరొక జర్మనునావ తగులబడునట్లు చేయబడెను. బ్రిటిషునావల కేమియు నష్టము కలుగలేదు. నౌకాదళ సైనికులలో జనహాని అత్యల్పము.

ఇంగ్లాండుకు ఫ్రెంచి కోస్తాలోని బొలోనురేవు అత్యంతసమీపమైనది.

డన్‌కర్కులో బ్రిటిషు సేనలకు అపజయము కలిగిన పిమ్మట 1940 సం॥ జూను మాసములో ఫ్రాన్సు ఉత్తరకోస్తాలో అనేక పర్యాయములు బ్రిటిషు సైనికులు దిగుచూ వచ్చిరి. బొలోనువద్ద పొగమంచు ఆవరించి యుండగా, బ్రిటిషుసైనికులు ఆ కోస్తామీద దిగిరి. నేడు తెల్లవారుజామున ఇంగ్లీషు ఛానెలు సముద్రంలో పొగమంచు ఎక్కువగా ఉంది చూపు కన్పించలేదు.

ప్రాతఃకాలమందు ఫిరంగులమోత ఇంగ్లండులోని కెంటుకోస్తా ప్రాంతవాసులకు వినిపించెను. నౌకాయుద్ధం జరుగుచున్నట్లు ఊహించిరి. ఆ ఫిరంగులధ్వని పావుగంటసేపు వినిపించెను. కొంతసేపు నిశ్శబ్దంగా ఉన్నతర్వాత తిరిగి ఫిరంగుల ధ్వని వినిపించెను. ఈవిరామకాలంలో విమానాలశబ్ద మేమీ విన్పించలేదు. ఈ కోస్తా దండయాత్రలో విమానాలు ఉపయోగించబడినట్లుగా ప్రభుత్వప్రకటనలో లేదు. కొంతసేపు అయిన తర్వాత యీ నౌకాయుద్ధములో పాల్గొనిన నావలు తిరిగి ఇంగ్లండుకోస్తాకు వచ్చెను.

జర్మను ఆక్రమించిన ఫ్రెంచికోస్తామీద బ్రిటిషు సేనలు దిగి దండెత్తుట యిది మూడవ పర్యాయము. రెండు మాసాలలో ఇది మూడవ పర్యాయము దండయాత్ర. గత సంవత్సరం మార్చిమాసమునుండియు లెక్కించిన యెడల ఇది 7 వ పర్యాయము.

బ్రిటిషుసైనికులు మేజరులో వాటుప్రభువు నాయకత్వము క్రింద బోలోను రేవుపై దండయాత్ర పల్పిరి. దండయాత్రఅయిపోయిన వెంటనే ప్రతి బ్రిటిషుసైనికుడును తన యావత్తు సామగ్రితో తిరిగివచ్చెను.

బ్రిటిష్ విమానదాడి

లండన్, ఏప్రిలు 22:—

చెరబ్బర్గు ద్వీపకల్పముమీద బ్రిటిషువిమానాలు దాడివెడలెను. ఒక శత్రు విమానాశ్రయముమీద బాంబులువేయబడెను. బ్రిటిషు విమానాలు ఏవిన్నీ నష్టముకాలేదు.

అమెరికను పత్రికల ప్రశంస

వాషింగటన్, ఏప్రిలు 22:—

న్యూయార్కు డెయిలీమిర్రరు అనుపత్రిక యిట్లు వ్రాసెను:—బ్రిటిషు విమానాలు శత్రురాజ్యాలపై సాగించుచున్న విమానదాడులు చాలా గొప్ప ప్రభావం కలవి.

ఆస్ట్రేలియానుంచి బయలుదేరిన 18 అమెరికను విమానాలు ఫిలిప్పయిను దీవులమీద సాగించుచున్న విమానదాడులను గూర్చిన వార్తలే అమెరికను పత్రికలలో గొప్పగా ప్రకటింపబడుచున్నవి. గాని, జర్మనీపై బ్రిటిషువిమానాలు సాగించుచున్న విమానదాడులవిషయమై ఎక్కువగా అమెరికను పత్రికలు ప్రకటించుట లేదు. కాని, జర్మనీపై సాగింపబడుచున్న విమానదాడి ఎక్కువ ప్రభావంకలది.

బర్మాలో జపానీయుల బదులుదాడి

పించాంగు ఆవలగా బ్రిటిషు ఉపసంహరణ

శత్రువుకు గొప్పనష్టం కలిగించుట

ప్యిన్మానా సమీపమున దారుణయుద్ధము

న్యూఢిల్లీ, ఏప్రిలు 22:—

బర్మా అధికారప్రకటన:— ఇరావతీ రంగము—యేనాంగ్యాంగులో ఆ చుట్టుప్రక్కల తూర్పుప్రాంతమున యుద్ధం జరుగుచున్నది. అక్కడ జపానీయులు పించాంగు ఆవలగా ఉపసంహరించుచున్న మనసేనలను రక్షించుచుండిన చైనీయబలములపై బరులు దాడి జరిపిరి. ఈ మనసేనల ఉపసంహరణ ఇప్పటికి పూర్తి అయింది కాని కొంత జనష్టం సామగ్రినష్టం తప్పినది కాదు.

చైనాదండు గురించి వార్త రాలేదు.

ప్యిన్మానావద్ద దారుణయుద్ధం

బొంబాయి, ఏప్రిలు 22:—

నిన్నరాత్రి చుకింగులో వెలువరిచిన యుద్ధవార్తాప్రకటన యిట్లు తెలిపినది:

టాంగూ ఉత్తరమున రంగూన్-మాండలే రయిలుమార్గంలో నున్న ప్యిన్మానాసమీపమున బర్మాలోని చైనాదండు మొమ్మెనజట్లకున్న, జపానుసేనలకున్ను దారుణయుద్ధము ఎడతెగక జరుగుచున్నది. సాల్వీనునదీ ప్రాంతమున జపానువారికి అమితంగా సహాయబలము చేరినది. టాంగులను ముందుపోటుకు ఉపయోగించుచూ, జపానీయులు గత శనివారం ఉదయం చైనీయ స్థానములపై కొత్తదాడి ప్రారంభించి, ఆ ఉదయమునసే లైకా దక్షిణమున 60 కిలోమీటర్లు (సుమారు 40 మైళ్లు) దూరమున నున్న బాల్లైకేకు చేరగలిగిరి. ఆప్రాంతము మలేరియాపీడ కలది గాబట్టి జపానీయులు అత్యంత అననుకూల పరిస్థితులలో పోరాడుచున్నారు. జపానీయులు మోటారు దళములను వాడుచున్నారు. వారికి చైనీయులు అమిత నష్టం కలిగించ గలిగిరి. యుద్ధం ఇంకా సాగుచున్నది.

జపానువారికి నష్టములు

లండను, ఏప్రిలు 22:—

సాల్వీను నదీ ప్రాంత యుద్ధమునందు కొత్త జపానుసేనలు కనచితదళములను ముందుంచుకొని దూసుచున్నదని చైనా హైకమాండు వారు తెలిపిరి. మంచు పొగతో నిండిన బాల్లైకే చుట్టూ ఊసర భూమిలో యుద్ధం జరుగుచున్నది. చైనీయులు పరికరములు తక్కువగా నున్నా శత్రు దండులకు చాలా నష్టం కలిగించుచున్నారట,

కాంటన్ నగరములో గోరిల్లా దాడి

చైనీయ సైనికుల సాహసచర్యలు

జపాను విమానదాడులు ఎక్కువగుట

బొంబాయి, ఏప్రిలు 22:—

నిన్నరాత్రి టోకియో రేడియోలో చెప్పబడిన ఒక వార్తను బట్టి, సోమవారం మధ్యాహ్నం చైనా గోరిల్లా సైనికులు మూడుజట్లుగా కాంటన్ నంరంలో ప్రవేశించి, జపానువారి ఆధీనమున నున్న రైలిఫోను ఎక్సుచేంజి భవనములపై చేతిగుండ్లు అనేకములు వేసిరని చుంకింగు నుండి వార్త వచ్చినది.

ఇదిగాక, నిన్నరాత్రి వచ్చిన చైనా సైనిక వార్తలబట్టి, గత మంగళవారం ఉదయం హునానురాష్ట్రంలో యూచేఉత్తరమున జపానీయ స్థానములపై ఒక చైనా దళము సాహసమైనదాడులను జరిపినట్లు తెలిసినది. 30 మంది జపానీయులను ఖైదీలుగా పట్టుకొనుటేగాక, రైల్వేవెంట ముఖ్యమైన శత్రు రక్షణఏర్పాట్లను పేల్చివేసిరి.

ఇంకా ఉత్తరమున, చైనీయులు ఏడు జపానీయుట్రక్కులను నాశనంచేసి, నూరుమందికిపైగా జపానీయులను హతశత్రులుగా చేసిరి. మరొకచోట చైనాసైనికులు దాగియుండి ఒక జపానీయదళమును చెదరగొట్టిరి.

జపాను విమానదాడులు ఎక్కువగుట

గత రెండుదినములలో వైనాలో జపాన్ విమానదాడులు ఎక్కువయినట్లు కనిపించుచున్నదని చుంకింగునుండి వార్త వచ్చినది. నిన్న ఉదయం చేకియాంగు రాష్ట్రంలో స్వియాన్సీనుపై 36 జపాన్ యుద్ధవిమానములు దాడి జరిపినవి. అదేరాష్ట్రమున నున్న లుంగ్వాసాపైకి మరి 5 జపాన్ విమానములు వచ్చినవి. జనహాని జరిగినట్లు వార్తరాలేదు నష్టం స్వల్పము.

హిందూమహాసముద్రంలో బ్రిటిషునౌకాదళ సన్నాహం

జపాను మధ్యప్రాచ్యమునకు పోకుండ ఆటంకము

దక్షిణాఫ్రికారేవులకు మద్రాసు, కరాచిరేవులకు

క్రొత్త ప్రాముఖ్యము

బ్రిటిషు యుద్ధతంత్రమును ప్రభుత్వాధికారులు వివరించుట

లండను, ఏప్రిల్ 22:—

లండనులోని బ్రిటిషు ప్రభుత్వాధికారులిట్లు చెప్పిరి:—

"జపాను నావలలో జపానుసేనలు సింహళము దాటి హిందూమహాసముద్ర పశ్చిమభాగముమీదుగా సిరియా, ఇరాకు, పర్షియా, ఈజిప్టు మొదలగు మధ్యప్రాచ్య దేశముల వంకకు పోవుటకు వీలులేకుండ అడ్డుటకై బ్రిటిషు నౌకాదళము సర్వసన్నాహములు నొనరించుచున్నది. హిందూమహాసముద్ర తూర్పు భాగములో ఇండియా సింహళములకు అవతలను, ఇంకను తూర్పున పసిఫికు మహాసముద్రములోను జపానువారిని ఆటంకపరచుట బ్రిటిషు ప్రయత్నము.

మధ్యప్రాచ్యదేశములలో తన బలమును స్థిరపరచుకొని అచ్చటినుండి దక్షిణముగా వచ్చి జపాను నావలను యుద్ధనావలను హిందూ మహాసముద్రమునుండి తరిమివేయుటకు బ్రిటిషువారు యోచించుచున్నారు.

బ్రిటను అమెరికా సంయుక్తరాష్ట్రములనుండి మధ్యప్రాచ్యమునకును, ఇండియా ఆస్ట్రేలియాలకును వచ్చు యుద్ధసామగ్రిదక్షిణాఫ్రికా అగ్రమగు కేప్ ఆఫ్ గుడ్‌హోపు సుచుట్టుకొని వచ్చుచున్నది. కనుక ఈదారిలోగల దక్షిణాఫ్రికా రేవులకు అత్యంత ప్రాముఖ్యము సిద్ధించినది. ఎందుకనగా ఇండియా ఆస్ట్రేలియాలకు యుద్ధసామగ్రి చేరుటచాలా అవసరము. ఈదారి చాలాదూరము. ఎక్కువ యుద్ధ సామగ్రిని ఎక్కించుకొని ఈదారిని ఇంతదూరము వచ్చుటకు చాలా బ్రిటిషునావలు అమెరికను నావలు అవసరమగుచున్నవి.

దక్షిణాఫ్రికా రేవుల ప్రాముఖ్యమునకు కారణములు

ఇటువంటి సప్లయినావ లింతదూరము దక్షిణాఫ్రికా అగ్రమునకు వచ్చి అచ్చటినుండి ఇండియా ఆస్ట్రేలియాలను చేరుకొనవలెననుచో మార్గమధ్యమునను దక్షిణాఫ్రికా రేవులలో ఆగి బొగ్గునువేసికొనవలసి యుండును. అది గాక ఈరేవులలో స్థావరముగానుండి అచ్చటినుండి బ్రిటిషు యుద్ధనావలు విజృంభించి జపాను సైనికనావలను మధ్యప్రాచ్యమువరకు పోకుండ నిరోధింపదలచుచున్నవి.

కాబట్టి బ్రిటను అమెరికాలనుండి ఇండియా ఆస్ట్రేలియాలకు ఆయుధ సప్లయి అవిచ్ఛిన్నముగా జరుగుటకును, జపానువారు మధ్యప్రాచ్యమువరకు వ్యాపించకుండ అడ్డము పెట్టి బ్రిటిషు యుద్ధనావలు ఉండి పనిచేయుటకును దక్షిణాఫ్రికా రేవులు చాలా ముఖ్యము. సింగపూరు పడిపోయిన తర్వాత చాలావరకు ఈ రేవులమీదనే ఆధారపడవలసి వచ్చుచున్నది.

ఈ రేవులలో ముఖ్యమైనది కేప్‌టౌన్ ఇచ్చట అన్నిరకముల నావల నుంచుటకు మంచి వీలున్నది. నావల అడుగుభాగమునకు నావల ఇంజనుకు బాయిలర్లకు మరమ్మతులు సాగించుటకు వసతిగలదు. చిన్నక్రూయిజరుయుద్ధనావలనునిలపుకొనుటకేర్పాటున్నది. పైనున్న బేదగ్గర క్రూయిజరు డిస్ట్రాయరు యుద్ధనావలు నిలచుటకు స్థానమున్నది. తరువాత ఎలిజబెత్ ఈస్టు లండను రేవులు ఎన్నదగ్గవి. కాని ఇచ్చట యుద్ధనావలు నిలచుటకు ఎక్కువ ఏర్పాట్లు లేవు. దక్షిణాఫ్రికా తూర్పు కోస్తాలో మరి కొంచెము ఉత్తరమున డర్బనురేవు కలదు. యుద్ధ పరిస్థితులవల్ల త్వరలో ఈ రేవు ప్రసిద్ధి కెక్కగలదు. బ్రహ్మాండమైన యుద్ధనావల నుంచుటకును, వాటికివలయు మరమ్మతులు చేయుటకును ఈ రేవులో వీలున్నది. మొంబాసాలో నావలు యుద్ధనావలు బొగ్గువేసికొనవచ్చును. పైన తెలిసిన రేవులలో కేప్‌టౌను సూత్రము దక్షిణాఫ్రికా పడమటి తీరమున గలదు. తక్కినవన్నియు దక్షిణాఫ్రికా తూర్పుతీరమునసే యున్నవి.

ఇండియా సింహళముల రేవులు

సింహళములో కొలంబో ట్రింకామలీ రేవులు ముఖ్యమైనవి. కొలంబోలో క్రూయిజరు యుద్ధనావలకు మరమ్మతుచేయు స్థానమున్నది. కాని ట్రింకామలీలో అట్టివసతి గావింపలేదు. సింగపూరులో అట్టి ఏర్పాటున్నదిగదా యను భావముతో ట్రింకామలీ విషయమున అశ్రద్ధ చేసితిమి.

ఇండియాలో బ్రిటిషు యుద్ధనావలుండుటకు తగిన వీలుగల రేవులు మద్రాసు కరాచి బొంబాయి కలకత్తా కొచ్చినులు.

'మడగాస్కరు' విచీ నిర్ణయము

జపాను కోరికను నిరాకరించుట

జర్మనీ జపాను విభేదములకు నిదర్శనము

న్యూయార్కు, ఏప్రిలు 22:—

అనాక్రమిత ఫ్రాన్సు (విచీ) ప్రభుత్వమును నడుపుచున్న లావాలుగారు, జర్మనీతో సంప్రతించి జపాన్ కోరికను నిరాకరించినట్లు ట్రాన్సుకేడియో ఏజెన్సీ తెలుపుచున్నది. "జపాన్ తన సైనిక ప్రతినిధులను మడగాస్కరుకు పంపనియ్యవలెనని విచీప్రభుత్వమును కోరినది. విచీప్రభుత్వమునకు క్రొత్త అధిపతియగు లావాలుగారు ఆక్రమిత ఫ్రాన్సులో జర్మనీరాయబారి యగు ఒటో అబెట్‌గారిని ఈ విషయమై అడిగిరి. ఒటో అబెట్‌గారు జర్మనీప్రభుత్వమున కీసంగతి తెలిపిరి. జపాను కోరికను నిరాకరించవలసినదని జర్మనీ ప్రభుత్వము మందలయిచ్చెను. దానిని లావాలుగారు శిరసావహించి జపాను కోరికను అంగీకరించుటకు వీలులేదని తెలియజేసిరి.

విభేదములకు అంకురము

జర్మనులయా డచ్ ఈస్టిండీసులను జపాను జయించినపుడు ఆసియాఖండము తనదేనని యు, ఆసియాఖండములో జర్మనీకి ప్రసక్తి లేదనియు, వలసినచో ఆఫ్రికాఖండభాగములను జర్మనీ పట్టుకొనవచ్చునని యు వాలా మర్యాదగా నిర్మొగమాటముగా జపానుతెలియబరచెను. డచ్ ఈస్టిండీసులో దొరుకు అమూల్యమగు ముడిసరకులలో జపాను తనకు కొంత ఇచ్చునట్లు జర్మనీ వెనక రహస్యముగా ఒడంబడికకుదుర్చుకొనెను. ఆ ఒడంబడికను జపాను భగ్నపరచినది. డచ్ ఈస్టిండీసు దేశము వస్తుసముదాయముతో సహా అచ్చగా తమదేననియు, జర్మనీ ఏమియు ఆశింప వీలులేదనియు జపానుపంపిన ప్రత్యుత్తరము జర్మనీకి ఆగ్రహము కలిగించినది. అప్పటినుండి జర్మనీ జపానులమధ్య విభేదములు పొడచూపెను. అందువల్ల ఇప్

న్యాయస్థానతీర్పులు

కోర్టుధిక్కారణ నేరము

పత్రికాధిపతుల బాధ్యతలు

బొంబాయిహైకోర్టు తీర్పువివరాలు

[కామరాజు కృష్ణమూర్తిగారు అడ్వకేటు]

హైకోర్టులో విచారణలోయున్న ఒక దావాలో, రెండవ ప్రతివాది అయిన హనుమంగోవనదాసు బి. కొటకగారు, పబ్లిసిటీ కార్పొరేషను లిమిటెడు, అధిపతి అయిన చిమ్నులాలు వాడిలాలు షాగారిమీద కోర్టు ధిక్కారణ నేరముచేసెననియు, వారుచేసిన ప్రచురణలవల్ల, దావాలో, తనకు న్యాయము జరుగదనియు, దావాలు నిల్వలో యుండగా, దావాలో, సంగతి సందర్భములమీద వాఖ్యలు, విమర్శలుచేసెను. గనుక, రెస్పాండెంటు కోర్టు ధిక్కారణ నేరమొనర్చెననియు, వారిని దండించవలెననియు కోరెను.

కేసు సందర్భములు:— వాది యిద్దరు ప్రతివాదులుమీద, తన హక్కు నిర్ధారణ దావానే సెను ఒకటవ ప్రతివాది తన భార్య అనియు, రెండవ ప్రతివాది అతని హరగోవిందదాసు, తన మామగారనియు, వివాహానంతరము 1 వ ప్రతివాది తాను పూనాలో కొన్నాళ్లు కాపురముచేసిరనియు 2 వ ప్రతివాది ప్రోద్బలముచేత 1 వ ప్రతివాది, తనను విడిచి 2 వ ప్రతివాది వద్దకు వెళ్లిపోయినట్లనియు, తాను ఎంత ప్రోత్సహించినను 1 వ ప్రతివాది తనవద్దకు రాలేదనియు, కాబట్టి కోర్టువారు కరుణించి 1 వ ప్రతివాది తనయొక్క భార్య అని నిర్ధారణ చేయవలయుననియు 2 వ ప్రతివాది, 1 వ ప్రతివాదిని తనవద్దకు రాకుండా చేయుచుండెను గనుక ఆటుల నిర్బంధించకుండా ఆంక్షవేయవలయుననియు దావాపేసెను.

దావా జాఖలుఅయిన తరువాత ఒకటవ ప్రతివాది మయినరు గనుక, దావాలో ఒకరిని గార్డియనుగా నియమింపవలెనని, జడ్జిగారిద్ద, చేంబరులో పిటిషను పెట్టబడెను. మొదట విచారణ మాష్టరుగారి వద్దవిచారణకు వచ్చి, కీర్తికరుగారిని కోర్టుగార్డియనుగా నియమించిరి. కీర్తికరుగారి గార్డియను నియామకము విమయమయి, జడ్జిగారు చేంబరులో విచారించి, మయినరు ప్రతివాది యొక్క సమ్మతి తీసికొని, కీర్తికరుగారిని గార్డియనుగా ఖాయపరచిరి. ఈ ఆర్డరు 7-7-41 వేయబడెను.

పత్రికలో ప్రచురింపబడినఅంశములు

రెస్పాండెంటుగా యున్న చిమ్నులాలుగారు, గుజరాతిలో ప్రచురించు మాతృభూమి (దైనిక, వారపత్రిక) భారతి సమాచార్ మొదలయిన పత్రికాధిపతి.

4-8-41 తారీకున ప్రచురించిన భారతి సమాచార్ పత్రికలో మొదటి పేజీలో, పెద్ద అచ్చులో ఈ క్రింద నుదహరించిన విధముగా ఒక ప్రకటన పడినది. "రోజున సాయంతరము ప్రచురించు మాతృభూమి చదువుట మరవకండి – కోటకు మెంతియా గారి ప్రణయ గాథ-లోహానా లేగలో గర్గోలు పుట్టించిన గాథ" అని ప్రచురింపబడెను. ఆ సాయంతరము ప్రచురింపబడిన, మాతృభూమిలో, మొదటిపేజీలో, విదేశవార్తలు, టెలిగ్రాములు అయిన తరువాత, పెద్దపెద్ద అచ్చులో, ఈ క్రిందివిధముగా ప్రచురింపబడెను.

"పుష్పమెంతియా వివాహపు విషయాల 5 వ పేజీ చూడుడు" అని చెప్పబడెను. 5 వ పేజీలో పెద్ద అక్షరములలో, కోర్టుధిక్కరణ నేరములోని హంశములు ప్రచురింపబడెను. పెద్దలిపి, చిన్నలిపులతో ప్రచురింపబడెను.

"గార్డియను వ్యవహారాలు" లోహానా లెగకు చెందిన గొప్ప కుటుంబములో గార్డియను వ్యవహారము—ప్రజలలో అలజడి పుట్టించిన వ్యవహారము—గొప్ప యింటి కన్య విషయము తండ్రి గార్డియనుగా పనికిరాడని ప్రచండవాదనలు మా ప్రత్యేక విలేఖరినుంచి మా చదువరులకు పూర్తి వివరాలు త్వరలో తెలియచేస్తాము. ఒకటి రెండురోజులలో సంగతులు తెలుస్తే, నవయుగములో, వర్గులు గగుర్పొడుచు నవలలను తీసి రాజనుకు 20 వ శతాబ్దములో కనివినియెరుగని ప్రణయగాథ."

ఈవిధముగా ప్రచురణలు చేయబడెను. ఈ ప్రచురణలు చదివినతరువాత, రెండవ ప్రతివాది, తన అటర్నీద్వారా నోటీసు పంపెను. ప్రచురణల ధోరణిమారినయెడల, కోర్టు ధిక్కరణ నేరమగుననియు యిహముందయినను, ఆటుల ప్రచురింపమని మాటయివ్వమనియు కోరెను. ఆటుల యివ్వటకు వీలులేదని జవాబు.

పెటిషనరు వాదన

పిటిషనరు తరఫున మొదటివాదన, ఏమనగా, జడ్జి చేంబరులో జరిగిన విషయములు జడ్జిగారి అనుమతి లేనిదే ప్రచురించుట మొదటి తప్పు. రెండవది మైనరుకు గార్డియనుని నియమించుట కోర్టు విధి అయియున్నది. ఆ నియామకమును గురించి వాఖ్యలు చేయుట రెండవతప్పు. వాఖ్యలు ధోరణిపట్టి మారిన యెడల ప్రతివాదులకు పరిఅయిన విచారణ జరుగదని భయముగా యున్నది. దావా జరుగుచుండగానే, వాఖ్యలు విమర్శలుచేయుట కోర్టు ధిక్కారము. వీటికి శిక్షించవలెను. రెస్పాండెంట్ల జవాబు.

రెస్పాండెంట్ల జవాబు

జడ్జిచేంబరులోవిషయములు, జడ్జిఅనుమతి లేకయే ప్రచురింపవచ్చును. కోర్టుయొక్క అధీనములోయున్న మయినరు విషయమయి కాదు. రెండవప్రతినిధి అధీనములోయున్న మయినరు గార్డియను విషయమయి ప్రచురింపబడినది. ప్రతివాదులకు, దావాలో సక్రమమయిన విచారణ జరుగకూడదని మా అభిప్రాయము కాదు. ఒకవేళ కోర్టు ధిక్కారము చేసితిమని ఎంచినను, ప్రతివాదులకు నష్టము కలుగలేదుగనుక, కోర్టువారు ప్రతివాదులను శిక్షించుటకు వీలులేదు.

తీర్పు

న్యాయమూర్తి తీర్పులో ఇట్లు చెప్పిరి:— జడ్జియొక్క చేంబరులో జరిగే విషయాలు జడ్జిగారి అనుమతి లేనిదే ప్రచురించుటకు వీలులేదు. బొంబాయి హైకోర్టునకు సంబంధించినంతవరకు ఈ ఆచారము కలదు. (28 బొంబాయి లా రిపోర్టరు 148) ఈ తీర్పులో పయి సందర్భించిన ఆచారము ఆమోదించుచు, మఖ్యమయిన యింగ్లీషు తీర్పులు (1913) అక్సిలరేసెసు 417 మొదలయినవివిమర్శించిరి. మయినర్లు, పిచ్చివాండ్లు విషయమయి తప్ప మిగతా విషయములు ప్రచురింపవచ్చునని యింగ్లీషు తీర్పుల సారాంశము. హైకోర్టువారి ఈ ఆచారమును ఆమోదించలేదు. ఆమోదించినను పయి యింగ్లీషు తీర్పులో వుదహరించిన మినహాయింపులలో మయినర్ల విషయమయి యున్నది గనుక, అవిధముగా ఆలోచించినను, జడ్జిగారి అనుమతి అవసరము.

ఈ ప్రచురణలవల్ల, ప్రతివాదులకు నష్టము కలిగినదనే వాదన సరిఅయినది. నష్టము కలిగే, ప్రచురణలన్నియు, కోర్టుధిక్కారములు కావు. కోర్టులో జరిగిన సందర్భములుగాక, వీటిమీద వ్యాఖ్యలు వేయబడినవి. ఈ వ్యాఖ్యలన్నియు తప్పుగరి అయినవికావు. "తండ్రిని గార్డియనుపదవికి అనర్హుడని కోర్టు నిర్ధారణ" అని ప్రచురింపబడినది. కోర్టువారు తండ్రి అనర్హుడని, చెప్పియుండలేదు. దావాలో ప్రత్యేక గార్డియను నియామకవిషయమయి పిటిషనులు పెట్టబడెను. లోహానా లెగలో, పంతఅలజడి, ఎందుకు కలిగినదో తెలియదు. ఒకటవ ప్రతివాది పేరు పెద్ద అక్షరాలతో ప్రచురింపబడినది. కోర్టులో జరిగినదానికిని, ప్రచురించిన సమయమునకును, ఏ సంబంధము లేదు. తండ్రి కొనూరై పుట్టినతారకు యివ్వలేకపోయెనట! యెంత ఆశ్చర్యము! సంభవమా!" ఈ విధముగా కోర్టు వ్యవహారములు ప్రచురించినయెడల, కోర్టు వ్యవహారములు దుష్ప్రచారపాతబుద్ధితో ప్రచురించ యుద్దేశ్యము కేసులు యెంచవలెను. చదువరుల కుతూహలమును, ప్రేమగాథ కోర్టు వ్యవహారములలో యున్నటుల స్ఫురింపజేయుటను బట్టి చూడగా, దుర్బుద్ధితో ప్రచురణలు చేసినట్లు ఎంచవలెను. ఆధారములులేనివ్యాఖ్యలు వేయబడినవి. ప్రచురణలఫలిత మేమి? రెండు ఫలితములు తేలగలవు. గార్డియనుకు, తన వ్యవహారములు మయినరు ప్రతివాది చెప్పవలసియుండును. కొన్ని రహస్యవిషయములు వుండవచ్చును. కోర్టులో, జడ్జిగారి చేంబరులో జరిగినవాటికి, యింతవ్యాఖ్యలు, విమర్శలు జరిగినప్పుడు, రహస్య విషయములు, తన గార్డియనుకి చెప్ప సంకోచించును. నిజము చెయుటకురాదు. రహస్యవిషయములు ప్రచురింపబడే యెడల, ఆమె భావిజీవితమునకు, భంగము రాగలదు. రెండవఫలిత మేమనగా, రెండవ ప్రతివాదిని ఏవిధముగా కయినా రాజీ చేసికొనుటకు బలవంతపెట్టినటుల అగును. తన కులమునకు పెద్దఅయియున్నప్పుడు, తనసంసారపుష్టుల రచ్చకెక్కుటకంటె, రాజీచేసికొను టుచితమని ఎంచవచ్చును. సంసార విషయము కొన్ని నిజమయినను, దండోరా వేయించుకొనుట ఎవరికిని యిష్టముండదు.

కాబట్టి రెస్పాండెంటు, కోర్టు ధిక్కరణము చేసెను. తిరిగి ప్రచురణ చేయమని మాట యివ్వమని, పిటిషనర్లు కోరినను, ఆటుల యివ్వలేదు. ఈ పయినేరమునకు, రెస్పాండెంటు రూ 1,000/ జుర్మానా కట్టవలసినదని, న్యాయమూర్తి కనియాగారు బొంబాయి హైకోర్టులో తీర్పు చెప్పిరి. (21-8-1941).

లండను మార్కెట్టు

(రూ. స్పె. కేబిల్)

లండను, ఏప్రిల్ 22:—

నేటిదినం లండను స్టాకు ఎక్సుఛేంజి మార్కెటునందు వ్యాపారము బాగుగ జరిగినది. కాపరుల ధరలు పెరిగినవి. నూనె కంపెనీలవాటాలకు గిరాకి అధికమైనది. ప్రభుత్వపు సెక్యూరిటీల ధరలు స్థిరముగనుండెను. పారిశ్రామిక కంపెనీల వాటాలధరలు కొద్దిగ తగ్గినవి. వాల్‌స్ట్రీటు వ్యాపారము మందముగ నుండెను.

మదరాసులో "సహకార భోజనశాల"

శ్రీ సి. రాజగోపాలాచారి ప్రారంభించిరి

కుటుంబ కలహాలు పోయేదెట్లా?

చెన్నపురి, ఏప్రిలు 23:—

త్యాగరాయనగరం నం. 1 రాఘవయ్య రోడ్డు గృహములో నిన్నరాత్రి శ్రీ సి. రాజగోపాలాచారిగారు 'సహకార భోజనశాల' (కో-ఆపరేటివ్ మెస్)ను ప్రారంభించారు.

కార్యదర్శి స్వాగత మొసంగుచు ఇందు ఇంతవరకు 14 గురు చేరిరనియు, 25 వరకు చేర్చుకొన బడుదురనియు సభ్యుడగుటకు రూ 1 రుసుమును పూటకు రూ అ చొప్పున వారం రోజులకు సరిపడు మొత్తమును సభ్యుడు ముందుగనే చెల్లించవలసి యుండుననియు చెప్పిరి. దీనిపేరు 'రాజాజీ మెస్' అని పెట్టదలచితిమనిరి.

శ్రీ సి. రాజగోపాలాచారిగారు ప్రారంభోత్సవము సలుపుచూ 'రాజాజీ మెస్' అని పేరుపెట్టిన రాజగోపాలాచారి ఇతర వ్యాపారాలన్ని కట్టిపెట్టి కాఫీ భోజనహోటలు వ్యాపారంలో దిగాడని అనుకుంటారనీ, కాయ యుంచితమే కాని కాదనీ ఉంచవద్దన్నారు. ఇక జపాను విమాన దాడివల్ల ప్రజలు భయపడుతున్నారు. కాబట్టి "విమాన మెస్"అని గాని "జపానుమెస్ నెంబరు 1" అని గాని పిలిచిన యుక్తముగ నుండుననిరి. జపాను వారి బాంబులు వేసినను ఎట్టి ప్రమాదావకాశము లేకుండు గాని ఈ సభ్యులు ఊరు విడచి పోరాదనియు, ఆదర్శముగ వ్యవహరించవలెననిరి.

భోజనము పూటకు 8 అణాలు చేయవచ్చుననియు, వంట పాకములందు ఆంధ్రులు కారము, పులుసు తమ వాతావరణమునకు తగిపడక పోవుటవల్ల అనభిలషణీయ మనియు, వంటవారిని నమ్మి సర్వము వారి వశమునర్పుట లాభము లేదనియు, ఎవరికి కావలసినది వారే మితముగ వడ్డించుకొని పలాము లేకుండ చూచుకొనినచో భోజనము చాలా చౌకగ గిట్టగలదనిరి. ఇప్పుడు దీనిని సమర్థతతో నిర్వహించిన యుద్ధానంతరం సంసారములు తెచ్చుకొన్న మీదట గూడా దీనిని సాగింపవచ్చునియు. ఒక పూట ఇంటియందు అడవాళ్లు వంట చేసుకొని రెండో పూటకు స్త్రీలు పురుషులు 'మెస్'కు చేరిన ఆడవాళ్లకు విరగబాటు 'త్రొక్కిడి' తగ్గి వారికి కొంచెము సుఖకరముగ నుండుననియు, ఎప్పుడు వంట ఇంటి కుందేలువలె వంట యిల్లు కనిపెట్టుకు ఉండ నవసరము లేదనిరి. అట్లు చేసిన మనస్సుకు అందరికీ ఆనందము గలుగుననియు, మెస్ నందే ఒక భాగమున 'స్త్రీలక్లబ్బు' పెట్టుకొని రాత్రి కొలది సేపే ఆదవాళ్లుండదరూ అక్కడ కాలక్షేపము చేసుకొనవచ్చుననియు, లేదా పుస్తకములు చదువుకొనవచ్చుననియు, ఖులాసాగా కబుర్లు చెప్పుకొనవచ్చుననిరి. చాకిరీ విషయ మూలమున వచ్చు స్వల్పమైన గృహచ్ఛిద్రములకు తావుండదనియు, కుటుంబమునకు ఆనందదాయకముగ నీ పద్ధతి యుండుననిరి. ఆహారపదార్థములను మితముగను సుపయోగించవలసిన అవసరమును దెలుపుచు వీధివీధికి ఇట్టి సహకార భోజనశాలలు వెలయవలెననియు మద్రాసునుంచి పారిపోవుట పురుషులకు తగదనిరి. మేయరు చక్రయ్య చెట్టిగారు మెస్. అభివృద్ధి చెందవలెననిఆశించుచున్నామనిరి.

వేరుసెనగలు

చెన్నపురి, ఏప్రిల్ 23:—

(531 పౌ॥ బా॥ 1-కి, ఎక్సు కోస్తాగిడ్డంగులు)

మెషిన్ పప్పు ఆఫీసురకం

వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500, పౌనులు గలది 1-కి) వెల చెక్కురకం

ఎస్పెల్లర్ 70-0-0

టెంకాయనూనె 38 పౌనులుగల డబ్బా 1-కి 9-4-0 9-8-0

ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సు పెల్లరు ఫస్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం స్టాకులేదు

చక్కెర ధరలు

ప్యారీ		38-4-9
కాన్పూరు	35-0-9	37-0-9
ఈయ్యూరు		స్టాకులేదు
సామర్లకోట		,,

మిత్రమండలి విమాన సంరంభం

టిమారు రాబాలులపై దాడుల ఫలితము

సలామువా విమానాశ్రయముపై బాంబులు

మెల్బోర్న్, ఏప్రిల్ 21:—

క్రొత్తగా ఏర్పడిన మిత్రమండలి సైనికాధికారవర్గము చెలుపరచిన మొదటి ప్రకటనలో ఈక్రింది విశేషములు గలవు:—

"న్యూగినీలో జపానువారి ఆక్రమణములోనున్న సలామువా విమానాశ్రయముపైన మిత్రమండలి విమానములు సోమవారంనాడు బాంబులు వేసి విమానములుంచు స్థానమును పెట్రోలు నిలువను, విమానాశ్రయమునకు సంబంధించిన చిన్న కట్టడములను నాశనము చేసెను.

డచ్ టిమారు ముఖ్యపట్టణమగు కోపాంగు మీద ఆదివారం మా విమానములు బాంబులు వేసినవి. శత్రు సైనిక రహస్యములను పైనుండి పరికించినవి.

న్యూబ్రిటనులో రాబాలు రేవుపయి ఆదివారం జరిపిన విమానదాడిలో శత్రువులకు రేవులో సరకులు దింపు స్థలమునకు, విమానాశ్రయములో విమానము బయలుదేరు స్థానములకు నూటి దెబ్బలు తగిలెను. ప్రక్షయిలను సైనికులను కొనిపోవు నావలపై మా విమానములు, బాంబులు, మరఫిరంగి గుండ్లు ప్రయోగించెను. ఆడ్డమువచ్చిన శత్రు విమానములలో 2 కూలినవి.

స్వల్పమగు శత్రువిమానదాడి

శనివారముదయం మోర్సుబీపైకి వచ్చిన 5 జపాను విమానములు రెదురొక్కని రెండిటిని కూల్చితిమి.

మోర్సుబీపైకి మరలనేడు (మంగళవారము) 6 శత్రు విమానములు వచ్చెనుగాని విమానవిధ్వంసక ఫిరంగులగురికి వెఱచి పారిపోయెను.

స్త్రీలు చేయుచున్న సేవ

సైనికులకువలయు మరఫిరంగులను ఆస్ట్రేలియను కార్మికులు వడివడిగా తయారు చేయుచున్నారు. ఈ కార్మికులలో స్త్రీలు గూడగలరు. మరఫిరంగులు గట్టివనియు యుద్ధములో బాగాఆక్కరకువచ్చుననియు రూఢియైన తర్వాతనే సైనికాధికారులు వాటిని స్వీకరించి సైనికులకు సప్లయి చేయుచున్నారు. ఈ మరఫిరంగులలో ఓవెన్ గారు సూచించినమాదిరి చాలాప్రశస్తమైనది. ఇసుకబురదప్రదేశములలోను నీటిప్రదేశములలోను గూడ ఉపయోగపడును.

ఈజిప్టునందలి బ్రిటిష్ సైనికుల రక్షణ

ఈజిప్టు ప్రభుత్వము అన్నిచర్యలు గైకొనును

ప్రధాని నహాస్ పాషా వివరణము

కైరో, ఏప్రిల్ 22:—

ఈజిప్టు పార్లమెంటులో జరిగిన చర్చకు ప్రత్యుత్తర మొసంగుచు ప్రధాని నహాస్ పాషాగారు ఈ క్రిందివిషయములను స్పష్టపరిచిరి:—"యుద్ధము తప్పించుటయే ఈజిప్టు విదేశాంగ విధానముయొక్క పరమోద్దేశ్యమై యుండును. ఈజిప్టు సైనికులను, ఈజిప్టు కార్మికులను యుద్ధకార్యములు చేయకుండచేయుటయే ఈజిప్టు విదేశాంగ విధానముయొక్క ఉద్దేశ్యముగా నుండును. కాని ప్రజాప్రతినిధి పద్ధతిని రక్షించు ప్రయత్నమునందు బ్రిటిష్ సైనికులును, బ్రిటిషువారి మిత్రులును ఈజిప్టులో నున్నంతకాలము వారిని రక్షించుటకు ఈజిప్టుప్రభుత్వమువారు తగిన చర్య గైకొందురు. ఈజిప్టువారైనను సరే, విదేశీయులు మరెవ్వరైనను సరే ఈ సైనికుల క్షేమమునకు భంగము కలిగించుటకు ఈజిప్టు ప్రభుత్వమువారెన్నడు సంగీకరింపరు.

చంకింగుపై జపాను విమానదాడి

చంకింగులో విమానదాడి రక్షణ బందోబస్తులు

చంకింగు, ఏప్రిలు 21:—

చైనాకు ప్రస్తుత రాజధానినగర మైన చంకింగుపై విమానదాడి సాగించుటకు జపాన్ వారు సంకల్పించి యున్నారు. ఇదివరలో చంకింగుపై జపాన్ విమానదాడి జరిగెను. చాలాభవనములు వ్యాపారసంస్థలు నాశనము చేయబడెను. వానిస్థానే తిరిగి కొత్తకట్టడములు నిర్మింపబడినవి. జపాన్ వారు యీ వేసంగిలో సాగించదలంచిన విమానదాడులకు ప్రతిక్రియల నన్నింటిని చంకింగులో చేసియున్నారు.

ఇండియాలో అమెరికను సేన

ఇండియానుండిజపానుపై దెబ్బకొట్టు యత్నము

జర్మనీని అణచుటకై బ్రిటనుకు అమెరికను సేన

జర్మనీ జపానుల విధ్వంసమునకు అమెరికా వ్యూహము

లండను, ఏప్రిలు 22:—

అన్నాలిస్టు ఇట్లువ్రాయుచున్నాడు:—

"ఇండియాలో అమెరికను సేన ఉన్నదనియు, మరికొంత అమెరికను సేన రాగలదనియు నేటివార్తలవల్ల బయటపడినది.

అమెరికాలో నిగూఢవ్యూహము

అమెరికా సంయుక్త రాష్ట్రములు మూడుచోట్లకు తన సేనను పంపుచున్నది. జపానును జయించుటకుగాను ఇండియా ఆస్ట్రేలియాలలోను, జర్మనీని జయించుటకుగాను బ్రిటనులోను తన సేనలను కేంద్రీకరించుచున్నది. జర్మనీ జపానులబలము లెచ్చుట కనబడిన అచ్చటవాటిని నాశనము చేయుటకు అమెరికా సంయుక్త రాష్ట్రములు ప్రతిన పూనినది. ఆ ప్రతిజ్ఞను నెరవేర్చి తీరును. ఇండియా బ్రిటను ఆస్ట్రేలియాలు ఒండొంటికి చాలా దూరమున నున్న దేశములు. ఈ మూడిటిలోను అమెరికనులు తమ సేనలను చేర్చుచుండుట వారిశక్తికి నిదర్శనము.

ఇండియాలోనున్న అమెరికను సైనికుల సంఖ్య తెలియుటలేదు గాని ఈ సంఖ్య స్వల్పమైయుండదు. ఎందుకనగా, చాలా మందిని పంపిన ప్రయోజనముండునుగాని ఏ కొలదిమందినో పంపిన ప్రయోజనముండదు. అమెరికాసంయుక్త రాష్ట్రములు ప్రయోజనరహితమైన కార్యమును తలపెట్టదు.

జర్మనీభయము

బ్రిటనుకు వచ్చిన అమెరికను సేనలను చూచి జర్మనీ భయపడుచున్నది. అమెరికనులసహాయముతో బ్రిటిష్‌వారు తామాక్రమించిన యూరోపు పశ్చిమభాగముపై దండెత్తవచ్చునను అనుమానముతో యూరోపు పశ్చిమభాగమున నార్వేనుండి, దక్షిణమున స్పెయిను వరిహద్దువరకును తన సేనలను పెట్టి బందోబస్తు చేయుచున్నది. ఇట్లు బందోబస్తు చేయుచున్నట్లు హిట్లరు స్పష్టముగా తన ఉపన్యాసములో తెలిపెను. నార్వే బెల్జియం ఫ్రాన్సులనుండి ఇట్టి వార్తలు వచ్చుచున్నవిగనుక హిట్లరు చెప్పిన మాట అతిశయోక్తి అనుటకు వీలులేదు.

ఎక్కడో ఒకచోట

జర్మనీ తప్పక దెబ్బతినును

ఒకవంక రష్యాలో ఈ వేసవిలో మహాయుద్ధము సాగించుటకు సన్నాహము లొనరించుచు, ఒకవంక మధ్యప్రాచ్యములో లిబియాలో రోమెలుసేనానికి సేనలను సప్లయి లనుపంపి అచ్చట యుద్ధము సాగించుచు, యూరోపు పశ్చిమభాగములో బ్రిటిషు అమెరికను దండయాత్రను నిరోధించుటకు అవసరమైనంత పెద్దసైన్యము లుంచుచు, ఈ మూడుపనులు చాలవన్నట్లుగా దక్షిణ యూరోపు తూర్పుభాగమునుండి టర్కీవంకకు విజృంభించుటకు కార్యక్రమము తయారుచేసికొని, జర్మనీ నాలుగుచోట్ల పనిచేయుచున్నది. ఈ నాలుగు చోట్లలో ఎచ్చటనో ఒకచోట జర్మనుసేనలు బలహీనముగా నుండుట తప్పదు. నాలుగుచోట్లలోను పరిపూర్ణ బలముతో నుండుట అసంభవము. బలహీనమగుచోట మొదట జర్మనులను విడిపించుటకు బ్రిటిషువారికి అమెరికనులకు అవకాశము చిక్కును."

ఆస్ట్రేలియను డిస్ట్రాయరు

(*)

బంగాళా సముద్రములో మునిగెను

కర్టిను గారి ప్రకటన

మెల్బోర్న్, ఏప్రిలు 22:—

"వాంపైరు" అను ఆస్ట్రేలియను డిస్ట్రాయరు మునుపు గురించి ఆస్ట్రేలియా ప్రధాని కర్టినుగారి ట్లు ప్రకటించిరి:—

"ఇటీవల బంగాళాసముద్రములో వాంపైరును శత్రువు ముంచివేసెను. ఈ నావ మధ్యధరా సముద్రమునుండి మలయా సముద్రమువరకును, ఆస్ట్రేలియాసముద్రమునుండి బంగాళాసముద్రమువరకును సంచరించి అనేక ఘనకార్యము లొనరించెను.

ఇటీవలనే ఒక బ్రిటిషు డిస్ట్రాయరుతో కలసితీవాంపైరు అధికసంఖ్యాకమగు జపాను యుద్ధనావల సముదాయముతో పోరి ఒక జపానుడిస్ట్రాయరును ముంచి ఇంకొక డిస్ట్రాయరును పాడుచేసెను.

వాంపైరులో నుండి మణిగిన వారిలో నేనాని మోరల్ గారొకరు. ఆరుగురు మునిగిపోయిరి. గాయపడి ఒకడు మరణించెను. ఇద్దరు కనుపించుటలేదు. వారుకూడ మృతిపొంది యుందురు. మిగతవారు సురక్షితులుగా నున్నారు."

వాంపైరు 1917 లో నిర్మింపబడెను. 134 మందిని ఎక్కించుకొను వసతి గలదు. 4 అంగుళములుఖరంభ్రము గల ఫిరంగులు నాలుగు, 5 చిన్న ఫిరంగులు, 21 అంగుళముల టార్పెడోలు అర్చి అమర్చబడి యుండెను. నావల సముదాయమునకు రక్షణగా అగ్రమున నడచుటకు ఇది నియోగింపబడుచుండెను.

కాలినినురంగంలో జర్మను అపజయం

2 జర్మనునావలు ముంచబడెను

మాస్కో, ఏప్రిలు 22:—

కాలినిను రంగములో రష్యనుసేనలు ఫిరంగులతో వచ్చెను.

జర్మనుసేనలను పటాపంచలు చేసెను. 150 మంది జర్మనుఆఫీసర్లు సైనికులు హతులైరి. "కే"అను గ్రామమువద్ద ఒకచోట, జర్మనులు ఎదురుదాడి సాగించిరి కాని వెనుకకు తరిమివేయబడిరి. ఆరంగములోనే రెండు జర్మనువిమానములు పడగొట్టబడెను.

మరొక విమానం నల్లసముద్రంవద్ద రష్యను విమానమొకటి ఫిరంగిచే పడగొట్టబడెను.

మంగళవారంనాడు 32 జర్మను విమానాలు ధ్వంసం చేయబడెను.

రష్యను విమానాలు 15 నష్టమైనవి.

బారెంట్సు సముద్రమువద్ద 1 జర్మను కిరసనాయిలు రవాణానావ ముంచబడెను. ఇది 5 వేల టన్నుల నావ. మరొక జర్మను రవాణా నావకూడా ముంచబడెను. ఇది 4 వేల టన్నుల నావ.

స్టాలిను తననేనలను సమకూర్చుట

కుబిషేవ్, ఏప్రిలు 22—

స్టాలిను తనసేనలను యుద్ధరంగంలో సమకూర్చుచున్నాడు. కాని ఎక్కడెక్కడ సమకూర్చుచున్నాడో ఆ వివరములు తెలియలేదు.

కొకరేయను ద్వీపకల్పమువద్దను, లెనిన్‌గ్రాడువద్దను జర్మనుల వశమైన ప్రాంతములను రష్యనులు తిరిగి ఆక్రమించవలసి యున్నది. అందువల్ల అచట జర్మనులు తిరిగి యెదురుదాడి సాగించుచున్నారు. చాలామంది శత్రువులు హతులైరి.

స్టరయా రస్సావద్ద 16 వ జర్మను డివిజనుసేన రష్యనుల చేజిక్కియున్నది. అక్కడ చిక్కిన జర్మనుసేనతో చేరవలెనని జర్మనుసేనలు కొన్ని ప్రయత్నించుచున్నవి.

కాలినినురంగంలో రష్యనులు కొంతవరకు ముందుసాగిరి. కాని ఆక్రమించిన ప్రదేశభాగం ఎక్కువైనదికాదు.

మధ్యరంగంలో బ్రియాంస్కువద్ద మాత్రము తీవ్రపోరాటం సాగుచున్నది.

స్మాలెంస్కుప్రాంతంలో రష్యను ఫిరంగులు కాల్చబడుచుండినప్పుడు చెట్లు విరిగిపడుచున్నవి. క్రింద నేలమీద కరగిరున్న మంచుగడ్డలున్నూ, నీరున్నూ, చెట్లు విరిగిపడినప్పుడు పైకి ఎగజిమ్మబడుచున్నది.

దక్షిణరంగంలో డాన్ జేనీనువద్దను జర్మను రిజర్వుసేనలు యుద్ధరంగంలోనికి వచ్చుచున్నవి. కాని యీ క్రొత్తసైనికులకు విజయకాంక్ష కన్పించుటలేదు.

జర్మను విమాన నష్టం

మార్చి 22 లేదికి ఏప్రిలు 18 తేదీకి మధ్య 891 జర్మను విమానములు నష్టమైనవి. 39 గడువులోనే 289 రష్యనువిమానాలు నష్టమైనవి. జర్మనులకు విమాననష్టం ఎక్కువగా కలుగుచున్నది.

ఫిలిప్పైన్సు పానేలో పోరాటము

అమెరికను తిరోగమనం

వాషింగటను, ఏప్రిల్ 22:—

అమెరికను ప్రకటన:—పానేలో సాంజోస్‌లో దిగిన జపానుసేనలు వాల్‌డెర్రమసాల్ రెమిగో అను చోట్ల అమెరికనుసేనల నటకాయించుచున్నవి. అమెరికను సేనలు బుస్రోనుండి వెనుకకు తగ్గెను.

కారిగిడారు దీవిపైన శత్రు ఫిరంగిగుండ్లు వచ్చిపడుచునే యున్నవి. కాని అచ్చటి అమెరికనుల ధైర్యోత్సాహము లేమాత్రమును సడలలేదు.

ముస్లిం లీగుతో సమాధానం అవసరము

దేశరక్షణకు ఇది తప్పని సరి

మద్రాసు శాసనసభల కాంగ్రెసుపార్టీ సమావేశములో రాజగోపాలాచారి ప్రకటన

మదరాసు, ఏప్రిల్ 23:—

నేటిదినం మధ్యాహ్నము త్యాగరాయనగరమునందలి హిందీప్రచార కార్యాలయములో మద్రాసు శాసనసభలయందలి కాంగ్రెసుపార్టీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశమునకు దాదాపు 70 మంది శాసనసభాసభ్యులు, 50మంది జిల్లాకాంగ్రెసు సంఘముల సభ్యులుహాజరైరి. వచ్చినవారిలో ప్రముఖులు సి. రాజగోపాలాచారి, టంగుటూరు ప్రకాశంపంతులు, ఎస్. రామనాథం, డాక్టరు సుబ్బరాయను బెజవాడ గోపాలరెడ్డి, అ. కాశీశ్వరరావు, ముత్తురంగ మొదలి, కామరాజనాడారు, ఒబెదుల్లా కళావెంకటరావుగార్లు, కేంద్రశాసనసభయందలి మద్రాసురాష్ట్ర ప్రతినిధులు కొందరుకూడ వచ్చియుండిరి.

శ్రీ టి. టి. కృష్ణమాచారి, అమ్ముస్వామి నాథంగార్లు కూడ ప్రేక్షకులుగ వచ్చియుండిరి.

రాజగోపాలాచారి ప్రసంగం

పార్టీ నాయకుడు సి. రాజగోపాలాచారి గారుపన్యసించుచు ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల గురించియు, భారతదేశమునకు జపానువల్ల రానున్న ఉపద్రవము గురించియు, క్రిప్సు రాయబారము భగ్నమగుటను గురించియు మాట్లాడిరి.

లీగుతో సమాధానము

విదేశీయుల పరిపాలనకు లోబడియుండుటయా లేక దేశరక్షణకై ముస్లింలీగుతో సమాధానము కుదుర్చుకొనవలయునా అనుసమస్యను పరిష్కరించవలసిన సమయము వచ్చినదనియు, ఏవిధముగనైనను కాంగ్రెసుకు, లీగుకు సమాధానము కుదిరి దేశరక్షణకై జాతీయ ప్రభుత్వము లేర్పడవలయుననియు రాజగోపాలాచారిగారు చెప్పిరి.

తీర్మానము

నేటి దినం మధ్యాహ్నము ఉపపాదింపబడిన తీర్మానము 2 వ పేజీలో ప్రకటింపబడినది.

రాజగోపాలాచారి ఉపన్యాసము

(2 వ పేజి తరువాయి)

భయం లేనపుడు అనలేదు. కేంద్రప్రభుత్వం మార్పుకొరకు ప్రయత్నించితిని. ముందక్కడ మారాలనుకొంటిని, అపుడు రాష్ట్రాలలో మార్పుకి అవసరం లేకుండెను. ఇపుడు పరిస్థితులు మారినవి. ఇపుడు శత్రుదండయాత్ర రానున్నది. ఇంకా యెక్కువ ప్రమాదాలుంటాయి. కనుక ఇంతకన్న మంచిప్రభుత్వం రాష్ట్రాలలో వుండాలి. ప్రమాదంవస్తే గాని ఏమిచేయాలో ప్రభుత్వంవారికి తెలిసినట్లులేదు. ప్రజలకంతకన్న తెలియుదు. కొంచెం దూరదృష్టితో ఆలోచిస్తే నాకే పూర్తిగ గోచరమగుచున్నది. కాని నేనామాట చెపితే స్వోత్కర్షగ ఉంటుంది. నేను పరిపాలించుకుతూహలపడుచున్నానని మీలోకొందరనుకోవచ్చు. నాకా ఆశ లేదు. ఈసమయంలో ఆభారం కావాలని ఎవరు కోరగలరు? మీలో ఎవరైనా ఆ భారం వహించిపరిగా నిర్వహించాలని నేనుకోరెదను కాని, మనకా అవకాశమివ్వరు. ఇతరులాఅధికారం వహించి యున్నారు. గుర్రం ఎక్కివున్నారు. దిగలేరు.

ఆంధ్రదేశ వార్తలు

నాపడా

ఏప్రిల్, 17:—నిన్న వుదయము యీ గ్రామమున శ్రీ చెన్నూరు వాసుదేవరావు గారి అధ్యక్షతను, వేసంగి హిందీ పాఠశాలను శ్రీ ముక్కా సూర్యనారాయణరెడ్డి విశాఖపట్నంజిల్లాబోర్డు మెంబరుగారు బహిర్గత మొనర్చిరి. (ఉ. వి.)

[illegible]పిట్టల వేనువరం

[illegible] కేలంగి, ఏప్రియల్ 20:— ఈ గ్రామములో, కాంగ్రెసు శాంతిసైన్య సంఘం 51 మందితో, సమావేశమై కొవ్వూరి నాగిరెడ్డిగారిని శాంతిసైన్య దళాధిపతిగాను, తమనంపూడి సత్యనారాయణరెడ్డిగారిని సహాయశాంతిదళాధికారిగాను ఎన్నుకొనిరి. (స్వ. వి.)

నిజాంపట్నం

ఏప్రిల్ 19:— గ్రామయువకు లందరూ శ్రీ ఆలపాటి నరసింహారావుగారి అధ్యక్షత క్రింద సమావేశమై యువజనసంఘ మొకటి ఏర్పరచిరి. ఈక్రిందివారిని కార్యనిర్వాహకవర్గ సభ్యులుగా ఎన్నుకొనిరి.

అధ్యక్షుడు:— శ్రీ శిష్ట్లా సీతారామయ్య, కార్యదర్శి: శ్రీ కనుబా నారాయణమూర్తి, మరికొంతమంది సభ్యులుగా ఎన్నుకొనబడిరి. (స్వ. వి.

విజయనగరం

ఏప్రిలు 19:— క్రియుత చింతపల్లి మాయ్యగారి, జ్యేష్ఠపుత్రుడు బి. రామసామిరిగారను హరిజన విద్యార్థులకు భీమిలిపట్టణము వాస్తవ్యులైన శ్రీయుత సుత్తిదాల యయ్యగారి ద్వితీయ పుత్రిక చి॥ సౌ॥ సుశీలగారలకు విజయనగరం కంటోనుమెంటు నందు వివాహమహోత్సవము జరుపబడినది. ఈ వివాహము బ్రాహ్మణధర్మ సిద్ధాంతముల ప్రకారము నూతనపద్ధతులపై ఆదర్శనీయముగ శాసనసభ్యులగు శ్రీ సాకేటి గురువులు గారిచే జరుపబడినది. (ఉ. వి.)

నెల్లిమర్ల

ఏప్రిల్ 19:—నిన్నటి సాయంత్రం చంపావతీనదీ తీరాన్ని నెల్లిమర్ల కార్మిక సంఘ 10 వ వార్షిక సర్వసభ్య సాధారణసమావేశం జరిగింది. శ్రీయుత పెమ్మరాజు వెంకటరావుగారు అధ్యక్షత వహించారు.

గతవారంలో జరిగిన నూతన కార్యవర్గపు ఎన్నిక ఫలితాలు తెలియపర్చిరు. అధ్యక్షులు పెమ్మరాజు వెంకటరావు; ఉపాధ్యక్షులు కాశీభట్ల జగన్నాథం; కార్యదర్శి నూడెం సూర్యనారాయణ, మరి నలువదిముగ్గురు కార్యవర్గపు సభ్యులుగా యెన్నుకోబడ్డారు. (ఉ. వి.)

మదనపల్లి

ఏప్రిలు 19:— ఈ దినము ఆర్యవైశ్య రీడింగ్‌రూము యావరణమునందు, ఆర్యవైశ్య యువజనసంఘపు ప్రథమవార్షికోత్సవము శ్రీయుత ఓలేటి వెంకటకృష్ణయ్యగారి అధ్యక్షతక్రింద జరిగెను. శ్రీ బి॥ శ్రీనివాసులుశెట్టిగారు రిపోర్టు చదివిరి. ఈక్రిందివారు నూతన కార్యనిర్వాహకవర్గమునకు ఎన్నుకోబడిరి.

శ్రీయుత యం. వి. పాపన్నగుప్తాగారు అధ్యక్షులుగను, శ్రీ ఆంజనేయులు సెక్రటరీగను, శ్రీయుతులు ఓ. వెంకటకృష్ణయ్యశెట్టి, బి. బద్రినారాయణశెట్టి, కుంటి లక్ష్మయ్య, జి. రామయ్యశెట్టి, ఓ. శ్రీనివాసులుశెట్టి, బి. వెంకటరత్నంశెట్టి, యం. రాధాకృష్ణశెట్టిగార్లు ఎక్జిక్యుటివ్ సభ్యులుగ నెన్నుకోబడిరి. (స్వ. వి.)

చిలకలూరుపేట

ఏప్రిలు 19:—స్థానిక శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ ధర్మసంఘమువారి గ్రంథాలయ వార్షికోత్సవసందర్భమున 13,14 తేదీలలో శ్రీ మైలవరపు గుండయ్యశ్రేష్ఠి (పంచాయతీ సంఘాధ్యక్షులు), శ్రీ పి. విశ్వనాథం (మాధ్యమిక పాఠశాలా ప్రధానోపాధ్యాయులు) గార్ల అధ్యక్షతను జరుపబడినవి. శ్రీ అయ్యంకి వెంకటరమణయ్యపంతులుగారు సభారంభము గావించిరి. ఆనరరీ మేజస్ట్రేటు (బెజవాడ) శ్రీ బొడ్డపాటి సీతాబాయమ్మగారును మరి కొందరు ప్రముఖులును ఉపన్యసించిరి. మరల 15వ తేదీ సంఘ సాధారణ సమావేశము శ్రీ మున్నలూరి రంగయ్యశ్రేష్ఠిగారి అధ్యక్షతను సమావేశమై నూతన సంవత్సరమునకు కార్యనిర్వాహకవర్గమును ఎన్నుకొని, రూ 3300 ల బడ్జెటును అంగీకరించిరి.

శ్రీయుతులు మున్నలూరి రంగయ్యశ్రేష్ఠిగారు అధ్యక్షులుగను, గ్రంథి వెంకటరత్నంశ్రేష్ఠిగారు ఉపాధ్యక్షులుగను, రామముల్లు కన్నయ్యశ్రేష్ఠిగారు కార్యదర్శిగను, గ్రంథి వెంకటేశ్వర్లుశ్రేష్ఠిగారు సహాయకార్యదర్శిగను, కొప్పరావూరి కోటేశ్వరరావుశ్రేష్ఠిగారు గ్రంథాలయ అర్గనైజరుగను, గ్రంథి పూర్ణచంద్రయ్యశ్రేష్ఠిగారు చలిమేంద్ర అర్గనైజరుగను ఎన్నుకోబడిరి. (ఉ. వి.)

బళ్లారి జైలులోని రాజకీయఖైదీల అవస్థలు

ఎండల తీవ్రతవల్ల వేరొకజైలుకు మార్చుట అవసరం

కంభం, ఏప్రిల్ 19:— ఆంధ్రరాష్ట్రరైతుసంఘ కార్యదర్శి చేకూరి రెడ్డి బాలిరెడ్డిగారిలా వ్రాస్తున్నారు.

బళ్ళారిజైల్లో 190 మంది రాచకీయఖైదీలున్నారు. ఈమధ్యనే వీరిని క్వారంటైన్నుంచి "మూత జైలుకు" మార్చారు. సెంట్రల్ జైల్లోని గదులకు వసారాలులేవు. యెండలు దివదివానికి చాలా తీవ్రత చెందుతున్నవి. యెండ గదిలోకి పోతుందట. గాలి బొత్తిగారాక రాత్రులందు, ఖైదీలందరూ వుక్కిరిపోయి అవస్థపడుతున్నారు.

నీరు కావలసినంత యివ్వటంలేదట. మనిషి కొకొక్కడికి స్నానానికి 10, 12 గ్లాసుల నీటికంటె యెక్కువరాదట. రాచకీయఖైదీల దుస్థితి యీవిధంగా వున్నప్పుడు క్రిమినలు నేరస్థుల విషయం చెప్పనక్కరయే లేదు. వారికి వారానికొకతూరి స్నానమట. ముత్తంపైన పరిస్థితి చాలా అధ్వాన్నంగా వున్నది. యీ మధ్యనే విడుదలైన శ్రీ రామాయణం సత్యనారాయణగారు 18 పౌండులు తగ్గారు. యెండలతీవ్రతను గమనించి వెంటనే రాచకీయఖైదీల నందరినీ, వేరే జైలుకు మార్చాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

నూజివీడులో పండితసత్కారం

నూజివీడు, ఏప్రిల్ 20:— శ్రీ రాజా రంగయ్య అప్పారావు బహద్దరుగారి ఉన్నత పాఠశాలా ప్రధానపండితులు బ్రహ్మశ్రీ కూనపులి పూర్ణయ్యశాస్త్రులవారు తమ అధ్యాపకపదవినుండి విరమించుకొను సందర్భమున వారిని సన్మానించుటకు నిన్న సాయంకాలము హైస్కూలు భవనమున శ్రీ రాజా రంగయ్యప్పారావుబహద్దరు ఎం. ఏ., ఉయ్యూరు యువరాజావారి ఆధిపత్యమున గొప్ప బహిరంగసభ జరిగినది.

ప్రార్థనానంతరమున అధ్యక్షులు శ్రీ శాస్త్రులవారి గుణగణములను గూర్చి యు, పాండిత్యమునుగూర్చియు ప్రశంసించిరి. తరువాత హైస్కూలు ఉపాధ్యాయసంఘము పూర్వ విద్యార్థిసంఘము విద్యార్థిసంఘములవారు శాస్త్రులవారికి సన్మానపత్రముల సమర్పించిరి. శ్రీ తోపల్లె వేంకటప్పయ్య బి. ఏ. ఎల్. టి., హైస్కూలు ప్రధానోపాధ్యాయులు మరికొందరు శాస్త్రులవారిని గూర్చి యుపన్యసించిరి. సభవారి పక్షమున శ్రీ ఉయ్యూరు రాజావారు శాస్త్రులవారికి భద్రపత్రములు సమర్పించిరి. శాస్త్రులవారు తమకు జరిగిన గౌరవమునకు యథోచితముగ సమాధానము నొసంగిరి. నాటకప్రదర్శనముతో సభ ముగిసెను. (స్వ. వి.)

తాడేపల్లిగూడెం

ఏప్రిల్ 20:—యిచటి రిక్రియేషన్ క్లబ్బువారు నేడు డాక్టరు తోట ధనపతిగారు నాయుడుగారి, అధ్యక్షతను సమావేశమై క్రొత్త తాహశీలుదారు నిడుమోలు కనకసుందరంపంతులుగారిని ఉపాధ్యక్షులుగా ఎన్నుకొనిరి. కార్యదర్శి జంధ్యాల ప్రకాశరావుగారు అభినందనములు తెల్పిరి.

క్లబ్బువారు యిచటినుంచి ఏలూరు పంపబడుతున్న శిరస్తాదారుగా బదలీ అయిన తాహశీలుదారు పెనుగొండ శేషయ్యనాయుడుగారు, క్రొత్తగా వచ్చిన తహశీల్దారు నిడుమోలు కనకసుందరం పంతులుగారు గౌరవార్థము అల్పాహారవిందొసర్చిరి.

వీరికి గుంటూరు, పెంటపాడు, తాడేపల్లిగూడెం ఫీర్కాల గ్రామోద్యోగులు, మెండపల్లి ఆయోధ్యరామయ్య, తెలిశాల లక్ష్మయ్యగార్లు కూడా విందు లొనర్చిరి. (స్వ. వి)

గురజాల

ఏప్రిల్ 20:— స్థానిక విక్టోరియా మెమోరియల్ ఆనంద సమాజము యొక్క 40 వ వార్షికోత్సవము నిన్న జరుపబడినది. టెన్నిస్, బాటమింటన్ మొదలగు ఆటల పోటీలలో గెలుపొందినవారిని ప్రశంసించిరి తరువాత అల్పాహారవిందు జరిగినది. సాయంకాలము బ్యాండు సన్నాయివాద్యములు. రాత్రి అయిన తరువాత గొప్ప బహిరంగ సభ జరుపబడినది. సభకు స్థానిక డిస్ట్రిక్టు కోర్టు మున్సిఫ్‌గారైన శ్రీయుత యం. రామమూర్తిగారు అధ్యక్షత వహించిరి. సమాజపు అధ్యక్షులైనటువంటి శ్రీయుత, కే. బాలకృష్ణదాసు) సబ్‌మాజస్ట్రేటు) శ్రద్ధగల్గిగారైన శ్రీయుత రుగ్గిరాల చంద్రశేఖరశాస్త్రి, బి. ఏ. బి. యల్, తదితరులు ఉపన్యసించిరి. (స్వ. వి.)

కృష్ణాజిల్లా రైతుమహాసభ

మునగాలలో సమావేశము

(స్వకీయవిలేఖరి.)

మునగాల, ఏప్రిలు 19:— 6 వ కృష్ణాజిల్లా రైతుమహాసభ కామర్ల చంద్రశేఖరరావుగారి అధ్యక్షతను మునగాల గ్రామములో జరిగింది. జిల్లాలోని వివిధ ప్రాంతములనుండి ప్రతినిధులు, రైతుప్రముఖులు అనేకమంది దరుదెంచారు.

16 వ తేదీ వుదయం సమీపగ్రామముల లోని రైతులు మేళతాళములతో వచ్చి వూరేగింపులో పాల్గొనిరి.

12 గంటలకు మహాసభ పందిరివద్ద గన్నమరం తోటా కార్మిక రైతుసంఘ కార్యదర్శి అట్లూరి శ్రీమన్నారాయణగారు పతాకోత్సవము జరిపిరి. ఘట్టి గోపాలకృష్ణయ్యగారు ప్రతినిధులందరికి స్వాగతమొసగిరి. ముక్కాముల నాగభూషణంగారు సభను ప్రారంభించిరి నజరానా పూర్తిగా రద్దుకావలెనని, పారిశ్రామిక వస్తువులధరలు కంట్రోలుగురించి కరువు ప్రాంతములలో పూర్తిశిస్తు రిమిషను, నిర్బంధవిద్య, వాలంటీరు దళాలపై నిషేధములు, మునగాలరైతులకు జమీందారు పేర్చున్న గుండగములు ప్రజారక్షణ దళాలను ఏర్పరచవలసిన ఆవశ్యకతనుగురించి తీర్మానములు గావించిరి.

నరసాపురము తాలూకా శాంతిసైనికుల శిక్షణశిబిరము

పాలకొల్లు, ఏప్రిలు 19:— నరసాపురము తాలూకా కొడమంచిలి చేరువ వల్లూరు కాలువవద్ద రోడ్డులోవున్న ఖిల్లీగుంలో నరసాపురము తాలూకా కాంగ్రెసు సంఘమువారి యాజమాన్యమున శాంతిసైనికులకు శిక్షణ ఒసగే నిమిత్తము ఏర్పాటు చేయబడిన శిబిరమును ఢిల్లీ శాసనసభాసభ్యులగు శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తిగారిచే నిన్న సాయంకాలము ప్రారంభోత్సవము జరుపబడెను. ఫిర్కాలోని 14 గ్రామములలోను ప్రతిగ్రామంనుంచి యిరువురు చొప్పున శాంతి సైనికులుగా చేరి 15 రోజులపరిశీలనా యీ శిబిరములలో శిక్షణ పొందుటకున్నూ అటు పిమ్మట యీ శిక్షణ పొందిన సైనికులు ప్రతి గ్రామములోను శాంతిదళము ఏర్పాటు చేసి గ్రామ రక్షణకు, సహాయపడుటకు ఉద్దేశింపబడినది.

శ్రీ సత్యనారాయణమూర్తిగారు శిబిరమునకు ప్రారంభోత్సవము జరిపి యిప్పటి క్లిష్టపరిస్థితులను బట్టి శాంతిదళముల స్థాపించవలసిన ఆవశ్యకతను విపులీకరించిరి. అనంతరము కొడమంచిలి గ్రామములో ఏర్పాటు చేయబడిన బహిరంగసభకు శ్రీ సత్యనారాయణమూర్తిగారు అధ్యక్షత వహించిరి.

తాలూకా కాంగ్రెసుసంఘ కార్యాలయము

నరసాపురంతాలూకా కాంగ్రెసుసంఘపు ఆఫీసు పాలకొల్లునుంచి పండితవల్లూరు మార్చినట్లు సహాధ్యక్షులు శ్రీ యిందుకూరి సత్యనారాయణరాజుగారు తెలుపుచున్నారు. (స్వ. వి.)

కడపలో గొప్పఇంటివివాహము

కడప, ఏప్రిలు 20:— శ్రీ యస్. రంగారెడ్డి, బి. ఏ. బి.ఎల్. ఎం. ఎల్. ఏ. గారి పుత్రిక యైన శ్రీమతి సౌ॥ సుభద్రమ్మకును, కర్నూలుజిల్లా శిరివెళ్లతాలూకా, యాదవాడ గ్రామవాస్తవ్యులు, గొప్ప భూస్వాములను అగు శ్రీ వై లక్ష్మీరెడ్డిగారి కొమారునకు శ్రీ తిరుపతిరెడ్డిగారికిని నిన్నరాత్రి జమ్మలమడుగు తాలూకా భీమగుండెము గ్రామములో పాణిగ్రహణమహోత్సవము అతివైభవముగా జరిగినది. అనేకమంది అధికారులు, పెద్దలు జిల్లాలో పలుప్రదేశములనుండి వచ్చియుండిరి. వధూవరులకు అనేక మంగళాశీర్వచనములు, బహుమతులు వొసగబడెను. (స్వ. వి.)

చెరుకుచెర్ల రైతునాయకుని అరెస్టు

నంద్యాల, ఏప్రిల్ 20:— చెరుకుచెర్ల గ్రామ రైతుసంఘ సభ్యులు, సత్యాగ్రహియగు శ్రీయుత జంగం తిప్పయ్యగారిని మొన్నటిరాత్రి యిచటి వారి బంధువుల గృహమున నుండగా మిడుతూరుస్టేషను పోలీసు సబ్ యిన్స్పెక్టరగు శ్రీ యస్. మస్తాన్ సాహెబుగారును, నందికొట్కూరు స్టేషను పోలీసు సబ్ యిన్స్పెక్టరుగారగు శ్రీ డి. కమాల్‌బేగుగారును, ఇండియా రక్షణచట్టముక్రింద వారంటును చెచ్చి అరెస్టుజేసిరి. మొన్నటి రాత్రి నంద్యాల టవును పోలీసుస్టేషన్ లాకప్‌నందుంచి నిన్నటి మధ్యాహ్నమున వారిని నందికొట్కూరుకు మోటారు బస్సులో దీసుకొని వెళ్లిరి.

చెరుకుచెర్ల గ్రామమున పన్నులను కాల్లించవలదని రైతులకు ప్రబోధించినది శ్రీయుత తిప్పయ్యగారిపై నేరము ఆరోపింపబడుచున్నది. (స్వ. వి.)

బొంబాయి డాకుయార్డులో అల్లరి

పోలీసువారు తుపాకులను కాల్చుట

బొంబాయిప్రభుత్వ ప్రకటన

బొంబాయి, ఏప్రిల్ 21:— నిన్న మధ్యాహ్నం బొంబాయి డాకుయార్డులో పెక్కువందలమంది కార్మికులు పనిచేయుటం మానేసి కూర్చున్నారు. నిన్న సాయంకాలం వారందరు శాంతంగా ఇళ్లకు వెళ్లిపోయారు. అల్లరులు జరగలేదు.

ఈవారాల పొద్దున్న పనివాండ్రందరు రాళ్లు విసరుట ప్రారంభించారు. బొంబాయి పోలీసు కమీషనరు బట్లరుగారు రక్షకదేవున్నారు. పిస్తోలును కాల్చవలెనని బట్లరుగారు వకఆఫీసరుతో చెప్పారు. అతడు పిస్తోలును కాలిస్తే గాలవ్యవహారం మరింత అధికమైంది. ప్రాణరక్షణ కోసం డాకుయార్డు పోలీసువారు తుపాకులను కాల్చారు. అందువల్ల యిద్దరు కార్మికులు చనిపోయినారు. అయిదుగురికి తుపాకి గుండు తగిలాయి. మరి 20 మంది కార్మికులకున్నూ 12 మంది పోలీసువారికిన్నీ స్వల్పమైన గాయాలు తగిలాయి. పోలీసువారు చాలామందిని అరెస్టుచేశారు. అటుతరువాత కార్మికులు వూరేగింపుతో ప్రధాన పోలీసు కార్యాలయమునకు వెళ్లి అరెస్టుచేయబడిన వారి నందరిని వదలివేయవలెనని కోరారు. అందుకు అధికారు లంగీకరించలేదు.

పాకిస్థాను నిరసనదినం

రాష్ట్రీ హిందుమహాసభ కార్యదర్శి ప్రకటన

బెజవాడ, ఏప్రిల్ 20:— ఆంధ్రరాష్ట్రీ హిందుమహాసభ కార్యదర్శి ఈక్రింది ప్రకటన గావించుచున్నారు:— 8-4-42 తేదీన ఢిల్లీలో జరిగిన అఖిలభారత హిందూమహాసభ వర్కింగు కమిటీ తీర్మానం ప్రకారం 10-5 42 తేదిన ఆంధ్రదేశములోగల వివిధ హిందూసభల శాఖాసభలవారందరు పాకిస్థాన్ నిరసన సభలను జరిపి తమతమ వ్యతిరేకాభిప్రాయములను తీర్మానముల ద్వారా వెంటనే దినపత్రికలకు, రాష్ట్రీహిందుమహాసభా కార్యాలయం, బెజవాడకు పంపించవలెనని కోరుచున్నాను.

శ్రీ॥ శ్రీ॥ జాగర్లమూడి ఇందిరాదేవిగారు

చీరాల, ఏప్రిల్ 20:— కారంచేడు వాస్తవ్యులు గొప్ప భూస్వాములు శ్రీయుత జాగర్లమూడి కుప్పుస్వామి చౌదరిగారి పెద్దకుమారుడు చంద్రమౌళి చౌదరిగారి భార్య శ్రీమతి ఇందిరాదేవిగారు చాలాకాలమునుండి వ్యాధిగ్రస్తురాలై గతవారంలో, కారంచేడులో వారి గృహమున స్వర్గస్థురాలైనదని తెలుపుటకు చాలా విచారముగా యున్నది. ఇందిరాదేవిగారికి ఒక చిన్నకుమారుడు కలడు.

ఈ రోజు ఉదయం పాపరోజుతోబలో పండిత కర్ణవీర నాగేశ్వరరావుగారి అధ్యక్షతను ఒక సభ జరిగినది. అందు చౌదరిగారి కుటుంబమునకు కలిగిన అపత్తునకు విచారించుచూ, విచారము బొందుచున్నవారి కుటుంబమునకు సభవారు తమ హృదయపూర్వకమగు సానుభూతిని ప్రకటించుచూ తీర్మానించిరి. (స్వ. వి.)

ఒంగోలు పి. వి. ఆర్. హెచ్. మిడిల్ స్కూలు వార్షికోత్సవం

ఒంగోలు, ఏప్రిలు 20:— కరవది కాపురస్తులు శ్రీ లేటు పిడుపాటి వెంకటరంగయ్యగారిచే సుమారు 43 సం॥ క్రిందట ఈ యూరిలో స్థాపింపబడిన హిందూ మిడిల్ స్కూలు, నేటికిని వారిపుత్ర, పౌత్రులచే అవిచ్ఛిన్నముగ నిర్వహింపబడుచున్నది. నిన్నటిరోజున యీపాఠశాల వార్షికోత్సవము స్థానిక డిస్ట్రిక్టు మున్సిఫ్ గారైన శ్రీ ఆర్. భాస్కరరావుగారి అధ్యక్షతను జయప్రదముగ జరిగినది. విద్యార్థిసంఘ కార్యదర్శి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎన్. జనార్దనరావుగారు వార్షిక రిపోర్టులను చదివిరి. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల పంచిపెట్టిరి. (స్వ. వి.)

పాలకొల్లులో పూర్తిబ్లాకౌటు

పాలకొల్లు ఏప్రిలు 19:— ఇప్పటికి దాదాపు వారం రోజులనుంచి యిక్కడ పూర్తిబ్లాకౌటు అమలులో పెట్టినారు. సాయంత్రం 6 గంటలకే ప్రజలు గోడ్లమీద సంచరించడం చాల ప్రమాదకరమని భీతిల్లుచున్నారు. దొంగభయము వుందనుని మెయిన్ రోడ్డున వున్న కొటాయజమానులు బానిలుగా రాత్రులందు మేల్కొని కాపలా కాయుచున్నారు. (స్వ. వి.)

ఇండియన్ టీ— సర్వ సామాన్య పానీయము
ఇండియన్ టీ మార్కెట్ ఎక్స్‌పాన్షన్ బోర్డువారిచే ప్రకటించబడినది. 146 S

ఇండియన్ తేయాకులలో శ్రేష్ఠమైనది


ఉత్తేజకరమైనది
నేదదీర్చును
జాకూజ, తెల్లని లేబిల్ అండ్ టీ గరల్
LTK 32

జపాను వ్యతికూల బర్మా సంఘం

చియాంగు కై షేకు అసంఘానికి గౌరవాధ్యక్షుడు

చుంకింగు, ఏప్రిలు 21:— జపానువారి గురాక్రమణను గర్హించెడి బర్మావారిసంఘ మొకటి ఏర్పాటుచేయబడినది. ఈ సంఘానికి వైసు ప్రెసిడెంటగు చియాంగు కై షేకుగారును బర్మా ప్రధానియున్నూ గౌరవాధ్యక్షులుగా నుందురు. బర్మాకు వైనా నుండి పంపబడిన ప్రతినిధి సంఘమునకు వాయకుడుగా నుండిన సెంగు యాంగ్పూగారు యీ సంఘమునకు ప్రెసిడెంటుగా నుందురు. 4 గురు వైసు ప్రెసిడెంట్లు 32 మంది సభ్యులు నున్నారు.

మడగాస్కరును మిత్రమండలి ఆక్రమించాలి

అమెరికను శాసనసభలో చర్చ

వాషింగుటను, ఏప్రిల్ 21:— మడగాస్కరును మిత్రమండలివారే ఆక్రమించవలెననియు, మడగాస్కరు శత్రువుల వశమైనయెడల అది ఘోరమైన ప్రమాదహేతువనియు అమెరికా శాసనసభలో నేడు మంగళవారం కార్లహిస్లా గారు వాదించిరి.

పాన్ పరగాణాలనుండి ఎన్నుకోబడిరి. బర్మా ప్రభుత్వ ఖజానా మంత్రి కార్మిక శాఖా మంత్రి ఆరోగ్యశాఖా మంత్రి యీ సంఘము యొక్క స్థాయిసంఘములో సభ్యులుగా నున్నారు.

బెల్జియంలో జర్మనునేనల తిరుగుబాటు

వెళ్లడించరాదని బెల్జియం పోలీసుకు ఉత్తరువు

లండను, ఏప్రిలు 21:— బెల్జియంలోనున్న జర్మను సైనికులు కొందరు లీజ్ కోటవద్ద తిరుగుబాటుచేసిరి. కాంటీ కొండలవద్ద తుపాకులు కాల్చబడెను. తుపాకీ కాల్పులధ్వని విన్పించెను. లీజ్ ప్రాంతంలోనికి ఎవరూ రాకూడదని నిషేధింపబడిన ప్రాంతం అది. ఈ తుపాకీ కాల్పుల సమయమై వెల్లడి చేయరాదని బెల్జియం పోలీసులు కోరబడిరి.

భారతదేశమునకు అమెరికా సేనలు పంపబడినవి

భారతదేశరక్షణకు అమెరికా సంకల్పము

పత్రికాప్రతినిధులతో కలనలు జాన్సనుగారి ప్రసంగము

రాజ్యకాంక్ష, వ్యాపారాభివృద్ధికాంక్ష లేదను అభిప్రాయము

జవహరిలాలు మైత్రిప్రశంస

ఢిల్లీ; ఏప్రిల్ 22:—

నేటిదినం కలనలు జాన్సనుగారు పత్రికాప్రతినిధులతో ముచ్చటించుచు భారతదేశ రక్షణార్థమయి అమెరికావారి సంకల్పమును సహాయ మొసగుచున్న విధమును వివరించిరి. ఈ సందర్భమున అమెరికావారికి రాజ్యకాంక్షగాని వ్యాపారమును అభివృద్ధి రింపికొను ఉద్దేశముగాని లేశమైనను లేదని చెప్పిరి.

భారత నాగరికత విజ్ఞానమును, ప్రపంచమున కంతటికిని రమణీయదృశ్యములు తాజ్‌మహాలును, తనకు పండిత నెహ్రూగారికి గల మైత్రిని ప్రశంసించుచు జాన్సనుగారు మాట్లాడిరి.

ఢిల్లీ, ఏప్రిలు 22:—

నేడు వుదయమున ఢిల్లీలో జరిగిన పత్రికావిలేఖరుల సభలో రూజువెల్టుగారి స్వంత రాయబారి కల్నలు లూయిసు జాన్సనుగారు మొదటిసారి వుపన్యాసం చేశారు ఆ సందర్భమున జాన్సనుగారీలాగు చెప్పారు

ఇండియాకు అమెరికా టెక్నికలు మిషను

"అమెరికా సంయుక్తరాష్ట్రాల దొరతనంవారిప్పుడు ఇండియాకు పక్క ప్రవీణుల వర్గము (టెక్నికలు మిషను)ను పంపించారు. ఇది ప్రపంచాని కంతటికీకూడా సంబంధించిన విశ్వేశ్వర మహాసంగ్రామమే గాని ఇది కేవలము యూరాపుఖండానికి మాత్రమే సంబంధించిన సంగ్రామము కాదు. ఆసియాలో జరిగేయుద్ధం యూరాపుయుద్ధంలో అంతర్భాగమే కాదు" అని అమెరికా దేశీయులున్నూ మన మిత్రమండలి దేశాల వారందరున్నూ కూడా గట్టిగా నమ్ముతున్నారనుటకు అమెరికా ప్రభుత్వంవారిప్పుడు ఇండియాకు యీ టెక్నికలు మిషనును పంపుట మరియొకని నిదర్శనమైవున్నది.

అన్నిరంగాలలోనుకూడా జయం కలగవలెను

మిత్రమండలికి పశ్చిమరంగంలో నిర్ధారణగా జయంకలగడం నిమిత్తం మరియపశ్చిమరంగంలో పరాజయమును అంగీకరించుటకు అమెరికావారున్నూ మిత్రమండలి వారున్నూ కూడా అంగీకరించరు. శత్రువు విజృంభిస్తూవున్న ప్రతిరంగంలోను కూడా జయంకలగవలెను. ఇదుకు కావలసినవాటి నన్నిటిని కీడు ప్రతిరంగంలోను కూడా పూర్తిగా సమకూరుస్తారు. శత్రువులను ప్రతిఘటించుటకున్నూ శత్రువులబలము తక్కువగావున్న స్థలంలో వారితో తలపడుటకున్నూ కూడా అమెరికావారు దీక్షబూనారు.

ఇండియా రక్షణ అమెరికా కర్తవ్యమె

ఈ నిర్వచనప్రకారము ఇండియాదేశమును రక్షించుటకూడా అమెరికావారి ముఖ్యకర్తవ్యమే. శత్రువులు ఇండియామీదికి యుద్ధానికి వచ్చినయెడల ఇండియాను రక్షించుటకుమిత్రమండలి దేశాలవారందరూకూడా సర్వశక్తులను వినియోగిస్తారు. అని నేను ఖరారుచేసి చెబుతున్నాను.

ఇండియాకు అమెరికా సేనలు

ఈ కారణంవల్లనే అమెరికా సేనలిదివరకే ఇండియాకువచ్చాయి. ఇంకా చాలా సైన్యాలుకూడా త్వరలోనే అమెరికానుంచి ఇండియాకువస్తాయి.

టెక్నికలు మిషనువారు చేయదలచినపని

మీరెంతవరకు అంగీకరిస్తారో అంతవరకును అమెరికా టెక్నికలు మిషనువారు తమ ప్రావీణ్యతనంతా ఇండియాలోని సమస్యలకు వుపయోగపరుస్తూ వుంటారు.

అమెరికా టెక్నికలుమిషనువారు ఇండియాకు రావడంకూడా మిత్రమండలివారు యుద్ధసన్నాహాలకు సంబంధించిన దేగాని మామూలు శాంతిపరిస్థితులకు సంబంధించినది కాదు. యుద్ధానంతరముకలిగే ఆర్థికవాణిజ్య సమస్యలు వాటివిషయంలో అమెరికా ఇండియాదేశాలసంబంధము మొదలైనవాటిని గురించి టెక్నికలుమిషనువారిండియాలో యిప్పుడు యెంతమాత్రము ఆలోచించరు. భారతీయులు యింకా చాలాఅధికంగా శత్రువులను ప్రతిఘటించగలుగుటకున్నూ యుద్ధసన్నాహాలనింకా చాలాఅధికంగా చేయగలుగుటకున్నూ టెక్నికలుమిషనువారు తమ ప్రావీణ్యతనంతను వుపయోగపరుస్తూ వుంటారు. వీరు అన్నిఅంశములను తెలుసుకుంటారు అన్వేషణలనుచేస్తారు. ప్రవీణుల సహాయమున పరమైతే ప్రవీణులు సహాయంచేస్తారు. తగిన సలహాలను చెబుతారు. ఇండియాలో యుద్ధానికి సంబంధించిన పరిశ్రమలు ఆ సలహాల ప్రకారం జరిపిస్తారు.

చిరకాలసంబంధం

కేవలం యీయుద్ధంలో సహాయం చెయ్యడానికిమాత్రమే అమెరికావారిప్పుడు ఇండియాకు రాలేదు. అమెరికావారికి ఇండియాతో చాలాకాలం నుంచిన్నీ అధికమైన సంబంధము వున్నది. ఆసియాఖండంలోని ఫిలిప్పయినుదీవులు అమెరికాప్రభుత్వంవారి రక్షణకింద వున్నాయి. ఇండియా అమెరికా దేశాలకు వాణిజ్యవ్యాపారాలు అత్యధికంగా జరుగుతూనే వున్నాయి. ఆసియాఖండంలో ముఖ్యంగా ఇండియాలోనిప్రజలతో అమెరికావారికి చిరకాలంనుంచిన్నీ విజ్ఞానవిషయములో మిక్కిలి సంతృప్తికరమైన సంబంధం వున్నది. అర్థతలనుబట్టి అమెరికాకు యెంతవరకు హక్కుకలదో అంతవరకుమాత్రమే అమెరికావారు ఇండియాతో వాణిజ్యవ్యాపారములను జరుపగోరుతున్నారు.

ఫిలిప్పయినుదీవులకు స్వాతంత్ర్యము-చీనాకు సహాయము

ఫిలిప్పయిను దీవులకు స్వాతంత్ర్యమును, చీనాకు సహాయముచేయుటనుగురించి అమెరికా అధ్యక్షుడు రూజువెల్టుగారీమధ్య యీలాగు చెప్పారు.

"అమెరికా దొరతనంవారు ఫిలిప్పయిను దీవులకు యిదివరకే స్వాతంత్ర్యము నిచ్చారు; గాని యీయుద్ధంలో యీ దీవులను రక్షించడం నిమిత్తము యిప్పుడు అమెరికాదొరతనంవారు మళ్లీ కొన్ని అధికారములను వశపరచుకోవలసివచ్చింది. కాని యుద్ధము ముగిసినవెంటనే మళ్లీ ప్రభుత్వాధికారాలనన్నిటిని ఫిలిప్పయిను దీవులప్రజలకే మేము తప్పకుండా వశపరుస్తాము. ఈ దీవులను యెల్లప్పుడు మేము రక్షిస్తూనే వుంటాము.

చీనాకు యింకా యెక్కువ సహాయం

చీనా దొరతనంవారికి మేమిప్పుడు యుద్ధంలో సర్వవిధములా సహాయముచేస్తూనే వున్నాము. ఇటుపైని యింకా చాలా అధికంగా కూడా సహాయము చేయడానికి మేము నిశ్చయించాము.

చీనాకు సంపూర్ణ స్వాతంత్ర్యం

"చీనాలో యుద్ధం ప్రారంభం కావడానికి పూర్వమునుంచిన్నీ అమెరికా దొరతనంవారు చీనాలో కొన్ని అధికారాలను కలిగియున్నారు. ఇప్పుడుకూడా ఆ అధికారాలు మాకు వున్నాయిగాని యుద్ధం ముగిసినవెంటనే యీ అధికారాల నన్నిటిని కూడా మేము పూర్తిగా చీనా దొరతనంవారికి వశపరుస్తాము. వీటిని వహించడానికి తగిన స్థితిలో తాము వున్నాము అని చీనా దొరతనంవారు మాకు తెలియజేసిన వెంటనే యీ అధికారాలనన్నిటిని మేము వారికి వశపరుస్తాము."

రాజ్యకాంక్షతో మే మిండియాకు రాలేదు

ఫిలిప్పయిను, క్యూబా మొదలైన అన్నిదేశాలకున్నూ కూడా అమెరికావారు స్వాతంత్ర్యమునిస్తారు. ఇతర దేశాలలో అమెరికావారధికారమును చెలాయించరు.

ఇండియాలో కొంతభాగమును వశపరచుకోవలెనన్న రాజ్యకాంక్షతో మే మిండియాకు రాలేదన్న గట్టి నమ్మకమును భారతీయులకందరికీ కలుగజేయుటకే యీసభలో ప్రెసిడెంటు రూజువెల్టుగారి ప్రత్యేక ప్రతినిధినైన నేను యీ విషయముల నన్నిటిని మిక్కిలి స్పష్టముగా చెబుతున్నాను. నేనీలాగు ఖరారు చేస్తున్నాను. భారతీయులు అమెరికాదొరతనంవారిని విశ్వసించినయెడల వారెన్నడూకూడా తమ ఖరారును భంగపరచరు.

ఆసియాఖండ దేశాలకు స్వతంత్రం

ఆసియాఖండంలో అన్ని దేశాలున్నూ సంపూర్ణ స్వాతంత్ర్యమును బలమును విజ్ఞానమును సర్వతోముఖమైన అభివృద్ధిని కలిగి వుండవలెను. అమెరికాకు చేరుకువగా వున్న యీ దేశాలకూ అమెరికాకు అత్యధికమైన స్నేహభావము వుండవలెను. అని అమెరికావారు కోరుతున్నారు గనుక పశుబలాధిక్యతవల్ల యీ దేశాలనన్నిటిని వశపరచుకొని యీదేశీయుల నందరిని బానిసలుగా చేయుటకు జపానువారు ప్రారంభించిన యీ యుద్ధమును అమెరికావారు పూర్తిగా నిరసిస్తున్నారు.

ఇండియాకు మొదలైన దేశాలనన్నిటిని జపానువారు వశపరచుకుంటే యీ దేశాలతో యిప్పుడు అమెరికావారు జరుపుతూవున్న వాణిజ్యవ్యాపారాలకు పూర్తిగా భంగం కలుగుతుందన్నమాట నిజమే గాని చీనా యిండియా దేశాలకు అమెరికావారిప్పుడు యీ ఒక్క కారణంవల్లనే సహాయం చెయ్యడంలేదు. జపానువారి దేశాలను వశపరచుకుంటే అమెరికావారికి ముఖ్యతమములైన ఆశయాలకన్నిటికీకూడా భంగంకలుగుతుంది.

అమెరికా ఇండియాదేశాల వారి కేమీభేదంలేదు

అమెరికా ప్రజలకున్నూ ఇండియా ప్రజలకున్నూ యేవిషయములోను కూడా భేదములేదు. ఈ రెండుదేశాలవారికి సమానధర్మాలు మిక్కిలి హెచ్చుగావున్నాయి - అని అమెరికా ప్రజలు తెలుసుకోనేలాగున మనము చేయగలము.

అమెరికాలో యుద్ధపరికరాల నిర్మాణము

రూజువెల్టుగారి ఉత్తరువుల ప్రకారము అమెరికాలో జరగవలసిన దానికంటె చాలా రెట్లు అధికంగానే యిప్పుడు అమెరికాలో యుద్ధపరికరాలనిర్మాణం జరుగుతూ వుంది. యుద్ధానికి పూర్వం అమెరికాలో మోటారు కారులనిర్మాణం ఎంత హెచ్చుగా జరుగుతూ వుండేదో అంత హెచ్చుగా యిప్పుడు టాంకులనిర్మాణం జరుగుతూవుంది.

ఇండియాలో యుద్ధపరికరాల నిర్మాణం

ఇప్పుడు ఇండియాలో కూడా యుద్ధపరికరాల నిర్మాణం జరుగుతూనే వుందిగాని యిది శాంతిసమయంలో జరగవలసిన రీతిగా జరుగుతూ వుందిగాని యుద్ధసమయంలో జరగవలసినరీతిగా జరగడం లేదు. యుద్ధసమయంలో జరగవలసినరీతిగా యిండియాలో ఆయుధపరికరాల నిర్మాణం యిటుపైని జరిగేలాగు చేయుటలో అమెరికా టెక్నికలు మిషనువారున్నూ నేనున్నూ సహాయం చెయ్యడానికి అంగీకరించవలెనని నేను ఇండియా దొరతనంవారినిన్నీ ప్రజలనున్నూ కూడా ప్రోత్సాహపరుస్తాను. ఇండియాలో యుద్ధపరికరాల నిర్మాణం మితిమీరి జరిగేలాగు చేయుటకు మేము మాశక్తులనన్నిటిని పూర్తిగా వుపయోగపరుస్తాము. ఈపనిలో దేశీయులందరూకూడా మనఃపూర్వకంగా పూనుకొన్నయెడల చాలా పరికరాలు ఇండియాలోనే తయారవుతాయి. వీటిని యితర దేశాలనుంచి ఇండియాకు తెప్పించవలసిన అవసరం వుండదు. ఇండియాలో తయారు చేయడానికి వీలులేని యుద్ధపరికరాలను మాత్రమే యితర దేశాలనుంచి తెప్పించవలసి వుంటుంది.

యుద్ధం త్వరగా ముగియవలెను-

ఈ యుద్ధం త్వరగా ముగియవలెను. అమెరికా దేశంలోను యితర దేశాలలోను సేనలు మొదలైనవాటిలో చేరిన లక్షలకొలది యువజనులలో మిక్కిలి హెచ్చు మంది యీ యుద్ధంలో తమ ప్రాణాలను అర్పించగూడదు. బ్రిటను అమెరికా మిత్రమండలి అతిశీఘ్రకాలంలోనే సంపూర్ణ విజయము కలుగవలెను.

మిత్రులపైని ప్రేమ, శత్రువులపైని ద్వేషం

అమెరికాదేశీయులకు శత్రువులపైని అధికమైన ద్వేషము వున్నది. ఇప్పుడున్నూ యుద్ధానంతరమున్నూ కూడా అమెరికావారు మిత్ర దేశాలవారిని ముఖ్యంగా చీనా ఇండియా దేశాలవారిని అత్యధికముగా ప్రేమిస్తూనే వుంటారు.

మాపని రిపోర్టులతోనే ముగియదు

చాలా సంస్థలవారు ఇండియాకు వచ్చి కొంత పనిచేసి రిపోర్టును తయారు చేశారు. వారి పని అంతటితోనే పూర్తి అయింది. యీ మిషనువారిపని ఆలాగుముగియదు, ముగియ గూడదు. ఈ దేశంలో పరిశ్రమలవారికి వీరు సలహాలను చెప్పడమె కాకుండా అధికమైన సహాయమునుకూడా చేస్తారు.

ఇండియాలో తమ పరిశ్రమల నేర్పరచవలెనని అమెరికా వారికెంతమాత్రమూ లేదు.

లీజులెండు పాలసీ

అమెరికావారితరదేశాలవారికి లీజు-లెండు పోలసీ ప్రకారము యేలాగు సహాయంచేస్తున్నారో ఆ ప్రకారమే ఇండియాలోకూడా సహాయము చేస్తారు. ఈ సమయంలో ఇండియాకు యితర దేశాలకు యేవిధమైన భేదమూ వుండదు.

ధరావతు కట్టనక్కర లేదు

"లీజులెండు పోలసీప్రకారము సహాయము బడయగోరిన భారత పరిశ్రమల యజమానులు తా మెంత మొత్తమును ధరావతుకట్టవలెనని ఇండియాదొరతనంవారు కోరారన్న వార్తను నేను పత్రికలలో చదివాను. ఇది యెంత మాత్రము నిజముకాదు. అమెరికాలో దొరతనంవారు ప్రయివేటు పరిశ్రమల యజమానులలో బహుకొద్దిమందికి మాత్రమె ధనసహాయం చేశారు గాని అందరికీ చేయలేదు. గనుక ఇండియాలో కూడా యీ పద్ధతినె అవలంబించవలెను.

అట్లాంటికు చార్టరు ఇండియాకుకూడా వర్తింపజేయుట

దీనినిగురించి 1942 జనవరి 6 వ తేదీని రూజువెల్టుగారు అమెరికా కాంగ్రెసువారి సభలో మాట్లాడారు. అప్పుడు రూజువెల్టుగారు తెలిపిన సంగతులనన్నిటిని నేనిదివరకే ఇండియాలో ప్రకటించాను. "అన్నిదేశాలలోను స్వపరిపాలనం యేర్పడే నిమిత్తం యుద్ధంచేస్తూవున్న అన్నిదేశాలకు అట్లాంటికు ఛార్టరు వర్తిస్తుంది. ప్రపంచంలో అన్నిదేశాలలోను ప్రజల సందర్శిని బానిసలుగా చేయడానికి యుద్ధము చేస్తూవున్న దేశాలకు ఈఛార్టరు వర్తించదు. సహనము, సద్వర్తనము, భగవద్భక్తి, స్వాతంత్ర్యము యిది ప్రపంచంలో ప్రజలకందరికీ కూడా వుండవలెనని కోరుతూవున్న అన్నిదేశాలకున్నూ యుద్ధంలో మిత్రమండలికి సంపూర్ణ జయం కలిగిన తరువాత అట్లాంటికు ఛార్టరు వర్తింపజేయబడును. ఇదే వారికి అమూల్యమైన బహుమానము. యుద్ధానంతరము ప్రపంచములో ఏర్పడనున్న పరిస్థితుల ననుసరించి దీనిని గురించి యోచించవలసునని వకరు సూచించారు. ఈసూచనకూడా సరిగానేవుంది. ప్రస్తుతం దీనినిగురించి నేనింతకంటే హెచ్చుగా యేమీ చెప్పజాలను.

ఇండియాలో వున్న అమెరికా సేనల వ్యయము

అమెరికానుంచి ఇండియాకు పంపబడిన సేనలవ్యయములన్నిటినిఅమెరికా దొరతనంవారే భరిస్తారు. లీజులెండు పాలసీప్రకారము అమెరికా దొరతనంవారు ఇండియాకు సామానులు మొదలైనవాటి నపరిమితంగా సమకూరుస్తారు. (నవ్వు)

జాన్సనుగారి వౌనము

మీరు తిమపక్షమున క్రిప్సుగారితో మాటలాడవలెనని కాంగ్రెసువారు మిమ్మలను కోరినట్లుగా క్రిప్సుగారు తనప్రకటనలో చెప్పారు. కాంగ్రెసువారు మీసహాయమును కోరినమాట నిజమేనా? అని ఒక విలేఖరి జాన్సనుగారినడిగారు జాన్సనుగారీప్రశ్నకు స్పష్టంగా జవాబు చెప్పలేదు.

జవహరలాలుగారి ప్రశంస

పండిత జవహరిలాలుగారిని గురించి మాట్లాడుచు జాన్సనుగారిట్లు చెప్పిరి:— ఆదివారంనాడు మధ్యాహ్నం నేను జవహరలాలుగారితో మాట్లాడాను. ఆ సంభాషణవల్ల నాకు కలిగిన ఆనందము నాజీవితంలో అడివర కెన్నడుకూడా కలుగలేదు. తత్వశాస్త్రము సారస్వతము వీటిని రెండింటిని గురించిమాత్రమే మేము మాట్లాడాము. జవహరలాలుగారితో సమానమైన మనోవికాసం కలవారిసంఖ్య ప్రపంచంలో చాలా కొద్దిగానే వుంటుంది. జవహరలాలుగారు నాకు స్నేహితుడు. ఆయనకు మిత్రుడనుగా వుండవలెనని నేను కోరుతున్నాను.

అమెరికా ఇండియాదేశాల మైత్రి

అమెరికా యిండియాదేశాల ప్రజలత్యధికమైన మైత్రి కలిగివుండడం కోసము నా జీవితకాలములో మిక్కిలి అధికభాగమును నేను వినియోగిస్తాను. అని జాన్సనుగారన్నారు.

తాజ్‌మహాలు

మేము ఇండియాకు వచ్చిన తరువాత వక్క రోజునమాత్రమే విశ్రాంతి తీసుకున్నాము. ఆనాడు మేము తాజ్‌మహాలు దివ్యభవనమును చూశాము. అటువంటి భవనములో అమెరికాలో వక్కటికూడాలేదు. నేను ప్రపంచంలో చాలా దేశాలలో సంచారంచేశాను. తాజ్‌మహాలును అన్నిదేశాలవారు కూడా ప్రశంసిస్తూనే వుంటారు. ఆ ప్రశంసలో అతిశయోక్తి లేశమైనా లేదని నేనిప్పుడు తెలుసుకోగలిగాను. దీనివల్ల భారతీయుల విజ్ఞానమును, సౌందర్యపిపాసను, ప్రాచీన సాంప్రదాయమును కూడా నేను మిక్కిలి బాగుగా తెలుసుకోగలిగాను.

నేను వుత్తేపూరు సిక్రీకికూడా వెళ్లాను. హిందూముస్లిం, క్రిస్టియను మతాలకు చెందిన నిపుణులందరు కలసియే దానిని నిర్మించారు.

మహత్తరమైన భావిదశ

"ఇటుపైని ఇండియాదేశమునకు మళ్లీ మహత్తరమైన దశతప్పకుండా కలుగుతుంది." అని జాన్సనుగారన్నారు.

క్రిప్సురాయబారము జాన్సనుకథనము

ఇండియాలో క్రిప్సుగారి ప్రయత్నము విఫలమగుటనుగురించి నే నిప్పుడేమీ చెప్పదలచుకోలేదు. దానికి తగినసమయం వచ్చినప్పుడు దానినిగురించి జాన్సను చెప్పిన సంగతులనుకూడా మీరు వినకమానరు." అని జాన్సనుగారన్నారు.

టెక్నికలు మిషనువారి కార్యక్రమం

టెక్నికలు మిషనువారు వచ్చే బుధవారమునాడు ఢిల్లీనుంచి కలకత్తా వెళతారు. కలకత్తానుంచి బొంబాయి వెళతారు. బొంబాయినుంచి మళ్లీ ఢిల్లీ వస్తారు. ఢిల్లీ వచ్చిన తరువాత రూజువెల్టుగారికి రిపోర్టును పంపుతారు. తరువాత తమసూచనలను ఇండియా దొరతనంవారికి తెలుపుతారు - అని సభలో వార్తరు గ్రాడీగారు చెప్పారు:-

విదేశధరలు

(రూటరు ప్రత్యేకసర్వీస్)

లండను వెండి బంగారు

	లండను, ఏప్రిల్ 22:— కడపటి ధర	నేటిధర
వెండి హాజరు	23-1/2	23-1/2
వాయిదా	23-1/2	23-1/2
లండను బంగారు హా.	8-8-0	8-8

లండను స్టాక్‌మారకము

	లండను, ఏప్రిల్ 22: కడపటిధర	నేటిధర
కూపాయితరపత్రములు 3½%	హా 64/-	64/-
కాన్‌సోల్స్ 2½%	83-1/4	83 1/4
సర్వర్సనులోను 3½	106-3/4	106-3/4
యుద్ధపత్రములు 3½	105-3/8	106 3/8
ఫండింగులోన్ 4%	114-3/8	114-3/8
విక్టరీబాండ్లు 4%	118-7/8	118-7/8
వార్టర్జు బ్యాంకు ఐ. ఎ. & సి.	5-9/16	5-9/16
ఈస్టరను బ్యాంకు	హా 3-3/4	3-3/4
హాంగ్‌కాంగ్ బ్యాంగేబ్యాంకు	48½	49/-
మనీ బ్యాంకు ఆఫ్ ఇండియా	20/-	20/-

లండను మారకము

తంతెమీద	లండను, ఏప్రిల్ 22:— కడపటిధర	నేటిధర
లండను-న్యూయార్కు	4.02-1/2	4.02-1/2
,,	4.08½	4.08½
,, మాడ్రిడ్	40.5	40.5
,, మాంట్రియల్	4.48/4.47	4.48/4.47
బరక	17.8/17.4	17.8/17.4
,, బొంబాయి(రొ)	1/5-31/32	1/5-31/32
,, బొంబాయి (వి)	1/6-1/32	1/6-1/32

న్యూయార్కు దూది

	న్యూయార్కు, ఏప్రిల్ 22 — మంగళవారము క్లోజింగు	బుధవారము క్లోజింగు
మే 1942	19.40/19.40	19.45/19.45
జూలై	19.55/19.55	19.62/19 62
అక్టోబరు	19.70/19.70	19.78/19.79
డిసెంబరు	19.77/19.77	19.87/19.87
జనవరి	19.79/19.79	19.89/19.89
మార్చి	19.88/19.88	19.90/19.90
మన్నరకము హాజరు	21.02	21.04
July (Highest)	19.66 at 14 58	
,, (Lowest)	19.55 at 10.18	

న్యూయార్కు మారకం

	న్యూయార్కు, ఏప్రిల్ 22:— చెనుకటి ముగింపు	నేటిముగింపు
టి టి న్యూయార్కు	లండనుమీద 4.08¾	4.08¾

బొంబాయి ప్రతిధరలు

బొంబాయి, ఏప్రిల్ 22 —

బొంబాయి ప్రతిమార్కెటులో ముగింపు వరకు ధర లీ క్రిందివిధముగా ఉన్నవి:-

		రూ. అ. పై
బ్రోచ్	(ఏప్రిల్-మే 1942)	147-12-0
,,	జూలై-ఆగస్టు	165 8-0
ఉమ్రా	(మే-1942)	133-4-0
,,	(జూలై)	145-8-0
బెంగాల్	(మే-1942)	125-0-0
,, ,,	జూలై	132-4-0
బ్రోచ్	ఏప్రిల్-మే అత్యధికధర	147-12 0
,,	జూలై-ఆగస్టు ,,	166-8-0
,,	ఏప్రిల్-మే ,,	145 4-0
,,	అత్యల్పధర జూలై-ఆగస్టు	165-0-0

నేటిదినం బొంబాయి పత్తిమార్కెటులో ప్రారంభమున ధరలు స్థిరముగ నుండెను. కొద్ది మార్పులు అనంతరం మార్కెటు మూయు సరికి ధరలు మరల స్థిరపడెను.

బొంబాయి ఎక్స్‌చేంజి

బొంబాయి, ఏప్రిల్ 22:—

మారకము

కంతిద్వారా	(తయారు)	పి. 1/5-31/32
డిమాండు బ్యాంకి బిల్లు		పి. 1/5-31/32
న్యూయార్కు టి. టి.		1/6-9/32
నిలుకడ		332¾ టు 332¼

బంగారు వెండి ధరలు

బొంబాయి, ఏప్రిల్ 22:—

టంకాలబంగారు తయారు	తు 1-కి	47-8-0
మొదటి వాయిదా (డ్యూటితో)		47-8-0
రెండవ వాయిదా	,,	
వెండి 100 తులములకు తయారు		80-8-0
మొదటి వాయిదా (డ్యూటితో)		76-8-0
పరకను	1-కి	37-0-0

ఎప్పటికప్పుడు హాజరు వడ్డీ ½%

క్షేమప్రదమై
శుభ్రమైన
పరిపూర్ణమగు బిడ్డల ఆహారము
Glaxo
గ్లాక్సో
వేడినీటితో మాత్రమే
ఒక్కక్షణములో
చేయవచ్చును.

యుద్ధపు పూర్వధరలే ఉంచబడినవి.

మదరాసు రేడియో

(24-4-1942)

మదరాసు స్టేషను

వి. యు యు. 211 మరియు 41-27 మీటర్లు) ఉదయం: 7-0 గం ఎం. యస్. నటరాజఅయ్యరు(గాత్రం)7-30 గం. తెలుగులో వార్తలు. 7-40 గం. తమిళమున వార్తలు. 7-50 గం. సంగీతం. లేదా వర్తమాన విషయాల ప్రసంగం. 8-0 ఆంగ్లమున వార్తలు. 8-10 గం. ఫిలింపాటల రికార్డులు. 8-30 గం. ముగింపు.

2 వ ప్రసారం. మధ్యాహ్నం 1-0 గం శ్రీ యం. యస్. సుబ్రహ్మణ్యం (ఫిడేలు) 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీ యం. యస్. నటరాజయ్యరు (గాత్రం) 2-0 గం. తమిళమున వార్తలు. 2-10 గం. తెలుగులో వార్తలు. 2.20 గం. ఎం. ఎస్. సుబ్రహ్మణ్యం (ఫిడేలు) 2-40 గం. గ్రామఫోను రికార్డులు. 3-0 గం. ముగింపు.

(211 మీటర్లు) సాయంకాలం: 4-0 గం. శ్రీ కాళీదాసు యం. నీలకంఠయ్యరు గాత్రం 4-30 గం. యూరోపియను సంగీతం. 5-0 గం. శ్రీమతులు రాజ్యలక్ష్మి, లలిత రాఘవను (గాత్రం) 5-45 గం. గ్రామఫోను రికార్డులు. 6-0 గం. ఆంగ్లమున వార్తలు 6-10 గం. బదులుదాడి. 6-15 గం. జంట సమ్మేళనం. 6-25 గం. వాణిజ్య వార్తలు. 6-30 గం. తెలుగులో వార్తలు. 6-45 గం. తమిళమున వార్తలు. 7-0 గం. గ్రామఫోను రికార్డులు. 7-5 గం. శ్రీ కె. జె. నాథన్ (వీణ) 7-30 గం. వారపు వార్తలు. (తమిళం) 7-45 గం. తమిళపాటిక. 8-0 గం. కాళిదాసు యం నీలకంఠయ్యరు (గాత్రం) 8-30 గం. లండనునుండి బ్రాడ్‌కాస్టు. 9-0 గం. శ్రీమతులు రాజలక్ష్మి, లలిత రాఘవను (గాత్రం) 9-15 గం. స్థానికవార్తలు, ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం. యుద్ధవార్తల విమర్శ 9-55 గం. బి. బి. సి ప్రసారశ్రవణం. 10-0 గం. యూరోపియను సంగీతం. 10-30 ముగింపు.

(41-27 మీటర్లు) సాయం: 4-0 గం నుండి 5-45 గం. వరకు 211 మీటర్లలోవలె. 5-45 గం. విరామం.

(60.98 మీటర్లు) సా. 6-0 గం. నుండి 6-15 గం. వరకు 211 మీటర్లలోవలె. 6-15 గం. కన్నడమునవార్తలు. 6-25 నుండి 6-45 గం. వరకు 211 మీటర్లలోవలె. 6-45 గం. గ్రామీయులకై ప్రసారం. (తెలుగు) 7-5 గం. నుండి 9-30 గం. వరకు 211 మీటర్లలోవలె. 10-30 గం. ముగింపు.

* * *

తిరుచినాపల్లి స్టేషను

1 వ ప్రసారం. (896మీటర్లు) ఉదయం. 7-30 గం. గ్రామఫోనురికార్డులు. 7-40 గం. తమిళమున వార్తలు. 7-50 గం. టి. చౌడయ్య ఫిడేలు రికార్డులు. 8-0 గం. ఆంగ్లమున వార్తలు. 8-10 గం. ఫిలింపాటల రికార్డులు. 8-30 గం. శ్రీ కిజపకూడి రామనాథశాస్త్రి (గాత్రం) 9-0 గం. ముగింపు.

2 వ ప్రసారము మధ్యా: 1-0 గం. గ్రామఫోను రికార్డులు. 1 30 గం. ఆంగ్లమున వార్తలు 1-35 గం. శ్రీ కిజపకూడి రామనాథశాస్త్రి (గాత్రం) 2-0 గం. తమిళమున వార్తలు. 2-5 గం. సంగీతపాఠం. 2-30 గం. ముగింపు.

3 వ ప్రసారం. సాయంకాలం: 5-0 గం. కుంభకోణం సులోచన భానుమతి (గాత్రం) 5.45 గం. కొరానుపై ప్రసంగం. (తమిళం) 5-50 గం. గ్రామఫోను రికార్డులు. 6-0 గం. ఆంగ్లమునవార్తలు. 6-10 గం. బదులుదాడి. 6-15 గం. గ్రామీయులకై ప్రసారం. 6-45 గం. తమిళమున వార్తలు. 7-0 గం. శ్రీ కె. యస్. పక్కిరుస్వామిపిళ్లై (నాగస్వరం) 7-15 గం. యస్. పక్షిరాజ అయ్యంగారి ప్రసంగం. 7-30 గం. ప్రకటనలు, రికార్డులు. 7-45 గం. శ్రీ కుంభకోణం పక్కిరుస్వామిపిళ్లై (నాగస్వరం) 9-0 గం. ప్రపంచవార్తలు. 9-15 గ్రామఫోనురికార్డులు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 యుద్ధవార్తల విమర్శ. (బి. బి. సి. ప్రసారం) 9-55 గం. బి. బి. సి. ప్రసారశ్రవణం. 10-0 గం. ముగింపు.

కలకత్తా మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, ఏప్రిల్ 22:—

నేటిదినం కలకత్తా స్టాకు ఎక్స్‌ఛేంజి మార్కెటునందు ధరలు స్థిరముగనుండెనుగాని వ్యాపారము కొద్దిగ జరిగినది. ప్రభుత్వపు సెక్యూరిటీల ధరలు కొద్దిగ పెరిగినవి.

బొంబాయి పంటలు

బొంబాయి, ఏప్రిల్ 22 —

గోధుమలు	(మే)	రూ	7-8-0
అవిసెగింజలు	(మే)	రూ	8-9-6
పొద్దుతిరుగలు	(మే)	రూ	41-2-6

(అ. ప్రె.)

సుప్రసిద్ధ
ఉన్మాద వైద్యాలయము
స్థాపితము: 1753 సం॥రం
పెనికేరు, ఆలమూరుపోస్టు, తూ॥గో॥జి॥
మేము ఎటువంటి పిచ్చివ్యాధులనైనను అతినైపుణ్యముగా స్వల్పకాలములో బాగుచేయుచున్నాము. కేట్లాగు ఉచితము. సెలకోజులకు మందు చార్జీరు 8-0-0 లు పోష్టుఖర్చులు వేరు.
అంగర పాపాచార్యులు బదర్సు
రంగాచార్యులు, రామానుజాచార్యులు.
గ్రాం పీ॥బు:
కోట రామచంద్రపురం, కందులపాలెం, ఏ॥ బూరు.

బహిష్టు, గర్భము ఏ కారణముచే నైనను, 4, 5, మాసములలోగా నిలిచిపోయినను "దుకు ప్రవర్తిని", గర్భస్రావంటు రికార్డు, నివారించును. వెల రు. 2/- పోష్టేజి 0-8-0.
సంతాన నిరోధము "పర్యతి" గర్భస్రావంటు రికార్డు గర్భమురాదు. ఆరోగ్యమును, నెరవర నత్రము సాధనమును కలిగించును. శాశ్వతముగా నుండుటకు రు. 3/- తెల్సుకొనుటకు రు. 1-8-0. పోష్టేజి వేరు. ఇంగ్లీషులో వ్రాయుడు.
KAVIRAJ R. CHAKRAVARTHY,
24, Debendra Ghosh Road(A.P.M.)Calcutta.
Phone South 308.

తిరుపతి చందాదారులకు మనవి

తిరుపతి, తిరుమల, తిరుచానూరు కాళహస్తి, రేణిగుంట, చంద్రగిరి, మరియు పరిసర గ్రామాలలో మా ఆంధ్రదిన, సరిత్రవార, భారతీ మాసపత్రికలను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు శ్రీ కె. జనార్దనంన